## తొమ్మిది మందికి జీవిత ఖైదు.

. ఎన్ఐఏ కోర్టు కీలక తీర్పు





# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:24 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు శనివారం19సెప్టెంబర్ , 2026 పేజీలు:12 వెల:10రూ/-


## నష్టాలకు బ్రేక్.. లాభాల్లో స్టాక్ మార్కెట్లు



ముంబై: ముడి చమురు ధరలు తగ్గడం, అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల ధోరణి మధ్య శుక్రవారం ప్రారంభ ట్రేడింగ్‌లో ప్రధాన ఈక్విటీ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ లాభపడ్డాయి. ప్రారంభ ట్రేడింగ్‌లో 30 షేర్ల దీూజు సెన్సెక్స్ 162.87 పాయింట్లు పెరిగి 74,483.56కు చేరింది. 50 షేర్ల చీూజు నిఫ్టీ 43.90 పాయింట్లు పెరిగి 23,315.25 వద్ద నమోదైంది. 30 సెన్సెక్స్ సంస్థలలో భారతీ ఎయిర్‌టెల్ ఎటర్నల్, లార్సెన్ �alike టుబ్రో, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్‌ప్రధానంగా లాభపడ్డాయి. రూ.25,000 కోట్ల విలువైన వాటాల విక్రయ ప్రణాళికను ఖ్రా గ్రూప్ ప్రకటించిన తర్వాత టాటా గ్రూప్ షేర్లుపడిపోయాయి. ఉదయం 9:40 గంటల సమయానికి, టాటా కెమికల్స్ షేర్లు 7.8శాతం వరకు పడిపోగా, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ 3.9శాతం క్షీణించింది. అలాగే, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్

# విశాఖకు ఐటీ వరాలు.

ఎస్ఐపీబీ కీలక నిర్ణయాలు

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు భేటీ

రూ.526.25 కోట్ల విలువైన 10 ఐటీ ప్రాజెక్టులకు ఆమోదముద్ర

విశాఖలో భారీ కేంద్రాలు

ఏర్పాటు చేయనున్న డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్

కొత్త ప్రాజెక్టులతో వేల సంఖ్యలో పెరగనున్న ఉపాధి అవకాశాలు

విశాఖను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు



. ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా నిలిపే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి రూ.526.25 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే 10 ఐటీ ప్రాజెక్టులకు ఆమోదముద్ర వివరాలు2లో..

## బ్రీత్ టెస్ట్ మిస్.. 8మంది పైలట్లపై సస్పెన్షన్ వేటు




: బ్రీత్ టెస్టుకు నిర్ణీత సమయంలో హాజరుకాకపోవడంతో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ 8 మంది పైలట్లను సస్పెండ్ చేసింది. మూడు నెలల పాటు విధుల నుంచి తొలగించింది. దుబాయ్–అమృత్‌సర్ వివరాలు2లో..

## నిఠారీ కేసు నిందితుడు కోలీ ఆత్మహత్య.. సంచలనం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2005-06 నిఠారీ వరుస హత్యల కేసు లో నిర్దోషి సురేందర్ కోలీ మృతి చెందాడు. హరిద్వార్‌లో ఒక టీస్టాల్‌లో ఉరికి వేలాడుతూ కనిపించాడు. అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2006లో నొయిడాలోని వివరాలు2లో..



## పార్టీ చోరీపై రాహుల్ ఫైర్..

ఈసీపై తీవ్ర ఆరోపణలు

టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం

మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు

ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు

రెండు టీఎంసీ ఎ

వర్గాల మధ్య పేరు, గుర్తుపై వివాదం

కొత్త పేర్లు, గుర్తులు ఎంచుకోవాలని ఈసీ ఆదేశం



## నాంపల్లి ఏసీబీ కోర్టులో కేటీఆర్ హాజరు



ఫార్ములా ఈ-రేసు కేసులో ఆరోపణలు

ఎదుర్కొంటున్న కేటీఆర్

కోర్టుకు హాజరైన కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ మల్లేశ్వరరావు

హైదరాబాద్:రూ. 55 కోట్లను విదేశీ సంస్థకు బదిలీ చేయడంపై ఏసీబీ అభ్యంతరాలుఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో నమోదైన కేసు విచారణకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లోని నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. ఆయనతో పాటు ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న వివరాలు2లో..

## 22ఏ భూములపై

# సర్కార్ ఫోకస్..



సమస్యలకు చెక్ పెట్టేలా హైలెవల్ కమిటీ!

ఛైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్

ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం

భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన


క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి

పరిష్కారానికి కార్యాచరణ

రూపొందించనున్న కమిటీ

హైదరాబాద్: తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసిందిముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22-ఏ నిషేధిత భూముల

## జెన్-జీ ఆధ్యాత్మికతపై ఆసక్తి.. మోహన్ భగవత్ వ్యాఖ్యలు



ధర్మం పుట్టుక నుంచి మరణం వరకు ఉంటుందన్న భగవత్

వృద్ధాప్యంలోనే ధర్మం గురించి ఆలోచించడం సరికాదని వ్యాఖ్య

అహంకారంతో అన్నీ నడిపిస్తున్నామనుకోవడం భ్రమేనని వ్యాఖ్య

సుఖానికి మూలం ధర్మమేనని స్పష్టం చేసిన ఆర్ఎస్ఎస్ చీఫ్

**ఢిల్లీ:** భారతీయుల డీఎన్ఏలోనే ధర్మం ఉందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్ (వీశీష్ణుఅ దీష్ణుస్త్రష్) అన్నారు. ప్రస్తుతం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత విరివిగా పాల్గొంటుండడంపై సంతోషం వ్యక్తం చేశారు. మతం, ధర్మం పదవీ విరమణ తర్వాత చర్చించాల్సిన అంశాలు కావని.. అన్ని వయసుల వారు పాటించాల్సిన జీవన విధానాలని పేర్కొన్నారు. ప్రకృతిని, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ఉజ్జయినిలో నిర్వహించిన యువ ధర్మ సంసద్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.'ధర్మం, మతం అనేవి కేవలం వృద్ధులకు సంబంధించిన విషయాలని కొందరు భావిస్తున్నారు. గీత, రామాయణం వంటివి పదవీ విరమణ తర్వాత చదవాల్సిన పుస్తకాలని అనుకుంటున్నారు. ఇటువంటి తరుణంలో జెన్‌జీ ధర్మం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలపై ఆసక్తి చూపిస్తుండడం సంతోషకరమైన విషయం. ధర్మం భారతీయుల డీఎన్ఏలోనే ఉంది.. మన చర్యలకు దిశానిర్దేశం చేస్తుందనడానికి ఇదే ఉదాహరణ. విశ్వగురువుగా ఎదగాలంటే.. పూర్వీకుల నుంచి పొందిన ఈ ఆధ్యాత్మిక వారసత్వాన్ని భారత్ కొనసాగించాలి' అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.

## ట్రంప్ ముందుకు రష్యా-ఇరాన్ ఆంక్షల బిల్లు

రష్యాపై ఆంక్షల బిల్లుపై సంతకం చేయనున్న ట్రంప్

ప్రపంచ ఇంధన మార్కెట్ పై తీవ్ర ప్రభావం

రష్యానుంచి ఇంధనం కొనుగోలు చేసే దేశాలపై బిల్లు ప్రభావం

**వాషింగ్టన్:** 'శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్'బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌సంతకం పెట్టనున్నారు. రష్యా ఇంధన, రక్షణ రంగాలపై ఆంక్షల విధింపునకు ట్రంప్ ఈ బిల్లును తీసుకురానున్నారు. శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ బిల్లుకులఇప్పటికే ప్రతినిధుల సభ, సెనేట్ ఆమోదించింది. రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేసే దేశాలపై బిల్లు ప్రభావం పడనుంది. భారత్, చైనాలపై ట్రంప్ 100 శాతం సుంకాలు విధించే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఈ చట్టం భారత్–అమెరికా సంబంధాలపైప్రపంచ ఇంధన మార్కెట్లపై ప్రభావం చూపవచ్చని న్యూఢిల్లీ హెచ్చరించింది. పరిణామాలను భారత్ నిశితంగా గమనిస్తోందని, తన 140 కోట్ల మంది ప్రజలకు ఇంధన భద్రతను కల్పించేందుకు కట్టుబడి ఉందని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. "తన 140 కోట్ల మంది ప్రజలకు ఇంధన భద్రతను కల్పించే విషయంలో భారత్ దృఢమైన నిబద్ధతతో ఉంది," అని ఆ మంత్రిత్వ శాఖ పేర్కొంది. భారత్



ఆందోళమారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వివిధ సరఫరాదారుల నుంచి ఇంధనాన్ని సేకరించడాన్ని భారత్ కొనసాగిస్తుందని స్పష్టం చేసింది. ఈ అంశంపై ఇటీవలి నెలల్లో అమెరికా ఉన్నతాధికారులతో చర్చలు జరిపినట్లు కూడా విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై ఆ చట్టం వల్ల కలిగే ప్రభావం గురించి భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. తమ వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను వివరాలు2లో..

# తొమ్మిది మందికి జీవిత ఖైదు.

న్యూఢిల్లీ: బంగ్లాదేశీ మహిళల అక్రమ రవాణాకు సంబంధించిన 2019 నాటి కేసులో హైదరాబాద్‌లోని ఎన్ఐఏ కోర్టు( తొమ్మిది మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధించగా, వారిలో ఎనిమిది మంది బంగ్లాదేశీయులుఉన్నారని అధికారులు శుక్రవారం తెలిపారు. గురువారం నాడు కోర్టు దోషులపై రూ. 1.37 లక్షల జరిమానా విధించిందని, ఆ జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. శిక్ష పడిన వారిలో ఎనిమిది మంది బంగ్లాదేశీయులు కాగా, ఒకరు భారతీయ పౌరుడు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. చరిత్ర పుస్తకాలు చదవండినిందితులను 2019-2020 సంవత్సరాలలో పశ్చిమ బెంగాల్, తెలంగాణతో సహా వివిధ ప్రాంతాల నుండి అరెస్టు చేశారు. రుహుల్ అమీన్ ధాలీ (ఏ2), మహ్మద్ యూసుఫ్ ఖాన్ అలియాస్ ఎండీ ఇమ్రాన్ (ఏ4), బితీ బేగం అలియాస్ ఖదీజా షేక్ (ఏ5), ఇమాముల్ ఘాజీ అలియాస్ మహ్మద్ రానా హుస్సేన్ (ఏ6), మహ్మద్ అల్ మామున్ (ఏ8), సోజిబ్ షేక్ (ఏ 1), సురేశ్ షేక్ (ఏ 90), సురేశ్ షేక్ (ఏ 90)లకు కోర్టు శిక్ష విధించింది. అబ్దుల్లా మున్షీ అలియాస్ అబ్దుల్ సర్కార్(ూాఎంబశ్రీశ్రీఖష్త వీబఅంష్త్రఱ, ఖశ్రీఖుం ూాఎంబశ్రీ ఞఖుతీఎఖుతీ) (ూా11), మొహమ్మద్ అయూబ్ షేక్ (ూా12). వారిపై ఇండియన్ పీనల్ కోడ్ (ఖూజ), ఫారినర్స్ యాక్ట్-1946, ఇమ్మోరల్ ట్రాఫిక్ (ప్రివెన్షన్) యాక్ట్-1956లోని వివిధ నిబంధనల కింద విచారణ జరిపారు.

## నష్టాలకు బ్రేక్..

# లాభాల్లో స్టాక్ మార్కెట్లు

మొదటి పేజీ తరువాయి

2.6శాతం, టాటా పవర్ 1.4% మేర నష్టపోయాయిఈ వారంలో ఇప్పటివరకు నిఫ్టీ, సెన్సెక్స్ వరుసగా 0.5శాతం, 0.6శాతం మేర తగ్గుముఖం పట్టాయి. తద్వారా ఇవి వరుసగా ఆరవవారం కూడా నష్టాన్ని నమోదు చేసే దిశగా పయనిస్తున్నాయి. శుక్రవారం ఉదయం 9:59 గంటలకు, నవంబర్ బ్రెంట్ ఆయిల్ ఫ్యూచర్స్ 0.93 శాతం తగ్గి 103.85 డాలర్ల వద్ద, అలాగే వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ అక్టోబర్ క్రూడ్ ఆయిల్ ఫ్యూచర్స్ 0.62 శాతం తగ్గి 101.28 డాలర్ల వద్ద ఉన్నాయి. గురువారం 23,270.60 వద్ద ముగిసిన బెంచ్‌మార్క్ నిఫ్టీ 50 సూచీ సానుకూల ప్రారంభాన్ని సూచిస్తూ, శుక్రవారం ఉదయం 8:30 గంటల సమయానికి గిఫ్ట్ నిఫ్టీ (+×ఖీ బీఱఎ) ఫ్యూచర్స్ సుమారు 23,329.5 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నాయి. ఖుర్త

# నిఠారీ కేసు నిందితుడు కోలీ ఆత్మహత్య.. సంచలనం

మొదటి పేజీ తరువాయి

నిఠారీ వద్ద మోనిందర్‌సింగ్ పంధేర్ ఇంటి వెనుక మురుగుకాల్వలో 16 మంది చిన్నారుల అస్థికలు బయటపడటం తీవ్ర కలకలం సృష్టించింది (2006 డిసెంబర్‌లో). ఈ కేసుల్లో దర్యాప్తు చేపట్టిన సీబీఐ.. పంధేర్‌తోపాటు అతడి ఇంట్లో సహాయకుడైన కోలీని అరెస్టు చేసింది. ఈ వ్యవహారంలో మొత్తం 19 కేసులను 2007లో నమోదు చేసింది. తగిన సాక్ష్యాధారాలు లేకపోవడంతో వాటిలో మూడింటిని మూసివేసింది. మిగతా కేసుల్లో కోలీని నిర్దోషిగా 2023 అక్టోబరు 16న అలహాబాద్ హైకోర్టు తేల్చింది.అప్పటికి పంధేర్‌పై మూడు కేసులు మిగిలి ఉండగా.. వాటిలో అతణ్ని నిర్దోషిగా నిర్ధారించింది. దర్యాప్తులో సీబీఐ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, నిందితులే నేరం చేసినట్టు ప్రాసిక్యూషన్ రుజువు చేయలేకపోయిందని వ్యాఖ్యానించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టు లో సీబీఐ, మృతుల తరఫు బంధువులు పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ సుప్రీం కొట్టివేసింది. జైలు నుంచి విడుదలైన కోలీ.. అక్కడే ఓ టీషాప్‌లో పనిచేస్తున్నాడు. అతడి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# యుఎస్ మధ్యంతర ఎన్నికలు : ప్రారంభమైన ముందస్తు ఓటింగ్




వాషింగ్టన్ (వెబ్ డెస్క్) : అమెరికా మధ్యంతర ఎన్నికల ప్రత్యక్ష ఓటింగ్ ప్రక్రియ శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. పశ్చిమాసియాలో ముదిరిన యుద్ధ మేఘాలు, పెంపుడల ప్రతికార పన్నుల నిర్ణయాల మధ్య క్షీణించిన తన ప్రజాదరణను తిరిగి పుంజుకునేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు విపరీతంగా పెరిగిన ద్రవ్యోల్బణం, ఆకాశాన్నంటిన జీవన వ్యయం, యుద్ధంలోకి అమెరికాను నెట్టడంపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి ఈ ఎన్నికల్లో ప్రధాన సవాళ్లుగా మారాయి.

వర్జీనియాలో మొదటి అడుగు ముందస్తు ఓటింగ్ (ఎర్లీ ఓటింగ్) ప్రక్రియ వర్జీనియాలో మొదలైంది. ఐదాహో, మిన్నెసోటా, సౌత్ డకోటా రాష్ట్రాల్లోని స్థానిక ఎన్నికల కార్యాలయాలు, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు నేరుగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. నవంబర్ 3న అధికారికంగా పోలింగ్ జరగనుంది. ఓటర్లకు ఈ విధమైన ముందస్తు ఓటింగ్ సదుపాయం కల్పించడం అమెరికా ఎన్నికల విధానంలో ఒక భాగంఈ ఎన్నికల ఫలితాలు యుఎస్ ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్), సెనేట్‌లలో రిపబ్లికన్లు తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంటారా లేదా డెమొక్రాట్లు అధికారాన్ని హస్తగతం చేసుకుంటారా అనేదాన్ని తేల్చనున్నాయి. అధికార రిపబ్లికన్ పార్టీ మెజారిటీ కోల్పోతే, అది ట్రంప్ మిగిలిన రెండేళ్ల పాలనపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా యుద్ధ నిర్ణయాలు, కీలక చట్టాల తయారీలో ప్రతిపక్ష డెమొక్రాట్ల ప్రభావం పెరుగుతుందిప్రచారంలో నియోజకవర్గాల పునర్విభజన వివాదంపెట్రోల్ ధరల పెంపు, నిత్యావసరాల ధరల భారం, ఇరాన్ యుద్ధం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) సృష్టిస్తున్న ఆందోళనలు, ట్రంప్ వలస వ్యతిరేక విధానాలతో పాటు ఈసారి 'నియోజకవర్గాల పునర్విభజన' (గెరీమాండరింగ్) ప్రధాన చర్చనీయాంశంగా మారిందిసాధారణంగా అమెరికా చట్టాల ప్రకారం... ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. అయితే ఈసారి దానికి భిన్నంగా ముందే ఈ ప్రక్రియను చేపట్టడం వివాదానికి దారితీసింది. రిపబ్లికన్లు అధికారంలో ఉన్న టెక్సాస్‌లో మొదలైన ఈ సరిహద్దు మార్పుల వ్యూహానికి ప్రతిగా, డెమొక్రాట్ల పాలనలోని కాలిఫోర్నియా వంటి రాష్ట్రాలు కూడా తమ సరిహద్దులను మార్చాయి. 'ప్రొటెక్ట్ డెమోక్రసీ' అధ్యయనాల ప్రకారం, ఈ మార్పుల వల్ల దాదాపు 10 శాతం మంది ఓటర్లు (సుమారు 3.48 మిలియన్ల మంది) తమ పాత నియోజకవర్గ పరిధి నుంచి బయటకు వెళ్లాల్సి వచ్చిందిమెయిల్‌వైపు ఓటింగ్ విధానాలపై కేంద్ర నియంత్రణ సాధించేందుకు ట్రంప్ చేసిన ప్రయత్నాలు తీవ్ర నిరసనకు దారితీశాయి. రాష్ట్రాల అధికారాలను, ఫెడరల్ స్వేచ్ఛను హరించేలా ఉన్న ఈ నిర్ణయాలను పలువురు వ్యతిరేకించారు. ముఖ్యంగా తపాలా (మెయిల్-ఇన్) ఓటింగ్‌ను నియంత్రించేందుకు ట్రంప్ వేసిన ప్లాన్‌ను ఆ దేశ సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని తిరస్కరించింది.

# ట్రంప్ ముందుకు రష్యా-ఇరాన్ ఆంక్షల బిల్లు

మొదటి పేజీ తరువాయి

పరిరక్షించుకో వడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని న్యూఢిల్లీ పేర్కొందిభారత్‌కు రష్యా చమురు ఎందుకు కీలకంగ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ పేర్కొన్న గణాంకాల ప్రకారం, భారతదేశం తాను వినియోగించే ముడి చమురులో 88 శాతానికి పైగా దిగుమతి చేసుకుంటోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం(=బంంఖు-ఖనిఖుఅఱవ మిఅతీ) ప్రపంచ ఇంధన వాణిజ్యాన్ని మార్చివేసినప్పటి నుండి, భారత చమురు సరఫరాలో రష్యా ముడి చమురు కీలక భాగంగా మారింది. ధర, లభ్యత, మార్కెట్ పరిస్థితులు వంటి అంశాల ఆధారంగా భారతీయ రిఫైనర్లు రష్యా చమురును కొనుగోలు చేయడం కొనసాగిస్తున్నాయి.

## నాంపల్లి ఏసీబీ కోర్టులో కేటీఆర్ హాజరు

మొదటి పేజీ తరువాయి

సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు కూడా న్యాయస్థానం ముందుకు వచ్చారు.గతంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్ కోసం హెచ్ఎండీఏ నిధుల నుంచి సుమారు రూ. 55 కోట్లను విదేశీ సంస్థకు బదిలీ చేయడంపై ఏసీబీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఎలాంటి ముందస్తు అనుమతులు పొందకుండా, ఆర్థిక నిబంధనలు, ప్రామాణిక విధివిధానాలను ఉల్లంఘించి ఈ నిధులను కేటాయించారనే ఆరోపణలతో దర్యాప్తు సంస్థ చార్జిషీట్ దాఖలు చేసింది. ఏసీబీ సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న ప్రత్యేక కోర్టు, నిందితులకు ఇదివరకే సమన్లు జారీ చేసింది. గత విచారణ సమయంలో కేటీఆర్ వ్యక్తిగత కారణాల వల్ల మినహాయింపు కోరగా, విచారణ ఈనాటికి వాయిదా పడటంతో ఆయన ప్రత్యక్షంగా హాజరయ్యారు.

# 22ఏ భూములపై సర్కార్ ఫోకస్..

మొదటి పేజీ తరువాయి

జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది.ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుందివెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# వి-శాఖకు ఐటీ వరాలు.

మొదటి పేజీ తరువాయి

వేశారు. ఈ ప్రాజెక్టులన్నీ ప్రధానంగా విశాఖపట్నం కేంద్రంగా రానుండటంతో, నగరం త్వరలో గ్లోబల్ టెక్ హబ్‌గా మారనుందిరాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవతో దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయని, దీని ఫలితంగానే తాజా పెట్టుబడులు వస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో రెండు భారీ సంస్థలు విశాఖలో తమ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాయి. ప్రముఖ గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ డెలాయిట్, రూ.43.75 కోట్ల పెట్టుబడితో 2,500 సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆపరేషన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. అదేవిధంగా, ప్రముఖ ఫైనాన్స్ సంస్థ ముత్తూట్ ఫిన్‌కార్ప్ రూ.100 కోట్ల పెట్టుబడితో ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) కార్యకలాపాల కోసం 2,400 సీట్లతో మరో భారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది.ఈ రెండు కంపెనీల రాకతోనే దాదాపు 5,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. మొత్తం 10 ఐటీ ప్రాజెక్టులకు బోర్డు ఆమోదం తెలపగా, వీటిలో 7 ప్రాజెక్టులు అత్యాధునికమైన క్వాంటం టెక్నాలజీకి సంబంధించినవి కావడం విశేషం. ఈ నిర్ణయాలతో విశాఖపట్నం ఐటీ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, యువతకు భారీ ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

## బ్రీత్ టెస్ట్ మిస్.. 8మంది పైలట్లపై సస్పెన్షన్ వేటు




మొదటి పేజీ తరువాయి

ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలోని సిబ్బంది అమృత్‌సర్‌లోని శ్రీ గురు రామ్ దాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండైన తర్వాత రెండు గంటల్లోపు పోస్ట్-ఫ్లైట్ డిక్లరేషన్‌కు హాజరు కావాల్సి ఉంది. అయితే వారు 35 నిమిషాల ఆలస్యంగా బ్రీత్ అనలైజర్ పరీక్ష (దీతీవa్‌ష్ట్రaశ్రీవఎంటతీ ్‌వర్)కు హాజరయ్యారు. దీంతో ఈ విషయాన్ని విమానయాన సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (఑ూజూ) దృష్టికి తీసుకువెళ్లింది. అనంతరం ఆల్కహాల్ పరీక్షల్లో వారికి నెగెటివ్ వచ్చినప్పటికీ.. నిబంధనలు ఉల్లంఘించినందుకు 8మందిని విధుల నుంచి తొలగించింది. ఇటీవల ఫుకెట్- ఢిల్లీ విమాన ఘటనలో పైలట్-ఇన్-కమాండ్ గంజాయి సేవించినట్లు డ్రగ్ టెస్టులో తేలిన విషయం తెలిసిందే. దీంతో ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్లందరికీ డోప్ టెస్ట్‌ను తప్పనిసరి చేశారు.

# ప్రధాని మోడీ పుట్టినరోజు వేడుకల కోసం అధికారిక కార్యక్రమాలా?



జైపూర్ : ప్రధానిమోడీ పుట్టినరోజు వేడుకలను ప్రభుత్వ కార్యక్రమాలుగా నిర్వహించడంపై రాజస్థాన్‌లో ప్రతిపక్ష కాంగ్రెస్, పౌరహక్కుల సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ప్రధాని పుట్టినరోజు వేడుకల్లో ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ-ప్రైవేటు విద్యాసంస్థలను భాగస్వామ్యం చేయడమేంటని కాంగ్రెస్ ప్రశ్నించింది. నెల రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా కళాశాల విద్యార్థులతో దీపాలు వెలిగించడం, సామాజిక సేవా కార్యక్రమాలు, ఇన్నోవేషన్ పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశించింది. నెల రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో మొత్తం 12 రకాల కార్యక్రమాలను నిర్వహించాలని, అనంతరం వాటి నివేదికలను సమర్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు ఉత్తర్వులు జారీ చేసింది. 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17న విద్యార్థులు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, ప్రజలు దీపాలు వెలిగించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. కార్యక్రమాల వివరాలు, ఫొటోలు, వీడియోలను ప్రత్యేక పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని కూడా సూచించారు. సాయంత్రం ఆలస్యం అవుతోందని, అక్కడ ఉండలేమని జైపూర్‌లోని కొన్ని ప్రైవేట్ కళాశాలల్లో మహిళా ఉపాధ్యాయులు చెప్పడంతో, దీపాలు వెలిగించే కార్యక్రమం కోసం పురుష సిబ్బందిని అక్కడే ఉండాలని ఆదేశించినట్లు సమాచారం. రాజస్థాన్ సహా పలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇదే తరహా ఆదేశాలను జారీచేసినట్లు సమాచారం.అయితే, ప్రధాని పుట్టినరోజును అధికారికంగా నిర్వహిస్తూ ప్రభుత్వ యంత్రాంగాన్ని, విద్యాసంస్థలను అందులో భాగస్వామ్యం చేయడంపై కాంగ్రెస్ నేత టీకా రామ్ జుల్లీ ప్రశ్నించారు. సామాన్య ప్రజలు, బలహీన వర్గాలు పెరుగుతున్న ద్రవ్యోల్బణం, క్లిష్ట పరిస్థితులతో సతమతమవుతున్నప్పటికీ, పాలక పార్టీ బిజెపి ఇటువంటి ఆర్భాటపు కార్యక్రమాల ద్వారా తన భారీ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. విద్యాసంస్థలు విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచన, విమర్శనాత్మక దృక్పథాన్ని పెంపొందించాల్సి ఉండగా, రాజకీయ నాయకుడి పుట్టినరోజు వేడుకల్లో వారిని భాగస్వామ్యం చేయడం సముచితం కాదని పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పియుసిఎల్) సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రధాని మోడీ పుట్టినరోజును అధికారికంగా జరుపుకోవడం ద్వారా బిజెపి ప్రభుత్వం భజనలో అన్ని హద్దులు దాటిందని విమర్శించింది. జీవించి ఉన్న రాజకీయ నేత పుట్టిన రోజును అధికారికంగా నిర్వహించాలని ఆదేశించడం, భూస్వామ్య యుగం నాటి విధానమని, విద్యార్థులను తిరోగమన దిశగా తీసుకువెళుతున్నారని పియుసిఎల్ జాతీయ అధ్యక్షురాలు కవితా శ్రీవాస్తవ విమర్శించారు. విద్యార్థులలో విమర్శనాత్మక దృక్పథాన్ని పెంపొందించడానికి బదులుగా వారిని "విధేయులుగా" మారుస్తోందని పియుసిఎల్ రాష్ట్ర అధ్యక్షుడు అనంత్ భట్నాగర్ విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు "నిరంకుశమైనది"గా అభివర్ణించిన ఆయన, విద్యార్థుల స్వతంత్ర ఆలోచనా విధానాన్ని అణచివేసే ఇటువంటి ప్రయత్నాలను మానుకోవాలని అన్నారు.

## దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్.. ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం



అమరావతి: దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటుకు మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. సీఎం చంద్రబాబు (ఖఝఱఅఎఎఖఱఝఱ) సమక్షంలో ఎంఓయూ జరిగింది. షిప్‌యార్డ్ కోసం వచ్చే ఐదేళ్లలో ఎండీఎల్ రూ.15వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 45వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏటా 12 లక్షల టన్నుల భారీ నౌకల నిర్మాణ సామర్థ్యంతో షిప్‌యార్డ్ నిర్మాణం చేపట్టనున్నారు. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్లు, ఎల్ఎన్‌జీ నౌకల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. దేశీయ అవసరాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల కోసం నౌకల నిర్మాణం జరగనుంది. షిప్ బిల్డింగ్‌తో పాటు అనుబంధ మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్ తదితర రంగాల్లో పెద్దఎత్తున ఉపాధి, పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఎండీఎల్ సీఎండీ జగన్‌మోహన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఛైర్మన్ జస్మీత్‌సింగ్ బింద్రా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పార్టీ చోరీపై రాహుల్ ఫైర్..

భాజపా, కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న ఉప ఎన్నికల్లో టీఎంసీ (ఓీజ) గ్రూప్‌లు.. ఆ పార్టీ పేరు, ఎన్నికల గుర్తును వాడకుండా ఈసీ ఇచ్చిన ఆదేశాలను తప్పుబట్టారు. ప్రజా తీర్పును రక్షించడమే ఎన్నికల సంఘం బాధ్యత అన్నారు. కానీ దానికి వ్యతిరేకంగా అది ప్రజల తీర్పును తారుమారు చేసే శక్తులకు సహకరిస్తోందని దుయ్యబట్టారు. పార్టీలను విడగొట్టి.. ఎన్నికల గుర్తును లాక్కోవడం ఈసీ, భాజపాలకు అలవాటైపోయిందన్నారు'మొదట శివసేన, ఆ తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ (ఠిఱఅఱఎంశ్రీ జశీఅస్త్రతీవంం). ప్రతిసారీ ఇదే పద్ధతి. ఒక పార్టీని చీల్చడానికి భాజపా, ఎన్నికల సంఘం (ఇజ) చేతులు కలుపుతాయి. ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాగేసుకుంటాయి. ఒక పార్టీ మొత్తాన్నే దొంగలించగలిగినప్పుడు, కోట్లాది మంది భారతీయుల ఓట్లను కూడా చోరీ చేయడంలో ఆశ్చర్యం లేదు. ఓటు దొంగలు, ప్రభుత్వ దొంగలు.. ఇప్పుడు పార్టీల దొంగలుగా మారారు. ఈ చర్యలు మన ప్రజాస్వామ్య పతనానికి చిహ్నాలుగా మారాయి. పార్టీని కాపాడుకోవాలనే ఈ పోరాటం కేవలం మమతా బెనర్జీది మాత్రమే కాదు. ఇది స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు కోరుకునే ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ఓటరు పోరాటం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.



# నిర్ణీత తేదీలో 'దీపం' రాయితీ

, అమరావతి: దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను అందిస్తున్నా..రాయితీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లో ఎప్పుడు జమ అవుతుందో తెలియడం లేదు. ప్రభుత్వం ఏడాదికి రూ.2,900 కోట్లు ఈ పథకం కింద ఖర్చు పెడుతున్నా ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో మైలేజీ రావడం లేదనే అభిప్రాయం ఉంది. అందువల్ల ఇక నుంచి సిలిండర్ తీసుకున్నాక తర్వాత నెలలో నిర్ణీత తేదీన రాయితీ సొమ్మును విడుదల చేయాలని భావిస్తున్నారు. దీనిపై ప్రస్తుతం పౌరసరఫరాలశాఖ, ఆర్థికశాఖ అధికారులు చర్చిస్తున్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024 అక్టోబరు 31న దీపం-2 ప్రారంభించారు. ప్రతి నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఏడాదికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారు. ఏప్రిల్ నుంచి జులై వరకు ఒకటి, ఆగస్టు నుంచి నవంబరు వరకు రెండో సిలిండర్, డిసెంబరు నుంచి మార్చి వరకు మూడో సిలిండర్‌కు రాయితీ విడుదల చేస్తున్నారు. ప్రస్తుత విధానం ప్రకారం.. ప్రభుత్వం ఒక్కో విడతకు సంబంధించిన రాయితీ సొమ్మును ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు ఇస్తోంది. లబ్ధిదారుడు సిలిండర్ బుక్ చేసుకుని.. సొమ్ము చెల్లించి డెలివరీ తీసుకుంటున్నారు. తర్వాత రాయితీ మొత్తాన్ని వారి ఖాతాలో జమ చేస్తున్నారు. అది ఎప్పుడు జమ అవుతుందో లబ్ధిదారులకు తెలియడం లేదు.

## ఆంధ్రప్రదేశ్ అప్పుల చిట్టా: 2014 నుంచి 2026 వరకు ప్రభుత్వాల వారీగా పూర్తి లెక్కలు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణ నుంచి విడిపోయిన (2014) నాటి నుంచి నేటి (2026) వరకు అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వ హయాంలోనూ రాష్ట్రంపై అప్పుల భారం అంతకంతకూ విపరీతంగా పెరిగిపోతూనే ఉంది. కోట్లాది రూపాయల బడ్జెట్లు, సంక్షేమం, అభివృద్ధి పేరిట చేసే అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుంగదీస్తుండగా, ప్రజల మీద మాత్రం భారాలు తప్ప ఒరిగేదేమీ లేదనే విమర్శలు తీవ్రస్థాయిలో వస్తున్నాయి.

2014 నుంచి 2026 సెప్టెంబర్ వరకు ప్రభుత్వాల వారీగా జరిగిన అప్పులు మరియు బడ్జెట్ కేటాయింపుల సమగ్ర వివరాలు ఇక్కడ ఉన్నాయి:

1. 2014 – 2019 (చంద్రబాబు నాయుడు తొలి విడత పాలన)

ప్రారంభ అప్పు: 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడే నాటికి రాష్ట్రంపై ఉన్న అధికారిక అప్పు సుమారు ?90,000 కోట్ల నుండి ?1,32,000 కోట్ల వరకు ఉంది.

ముగింపు అప్పు (2019 నాటికి): 2014 నుంచి 2019 మధ్య తెదేపా ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, వివిధ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల కోసం చేసిన రుణాలతో కలిపి, 2019 నాటికి రాష్ట్ర మొత్తం అప్పు సుమారు ం3,75,000 కోట్లకు చేరింది.

2. 2019 – 2024 (వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాం) పాలనా కాలంలో అప్పుల పెరుగుదల: వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో కార్పొరేషన్ల ద్వారా గ్యారెంటీలు, ఓవర్ డ్రాఫ్టు మరియు వివిధ రూపాల్లో తెచ్చిన విపరీతమైన రుణాల కారణంగా అప్పులు భారీగా ఎగబాకాయి. ముగింపు అప్పు (2024 జూన్ నాటికి): 2024 జూన్ లో వైకాపా ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రంపై ఉన్న మొత్తం అప్పుల భారం (కార్పొరేషన్ల అప్పులు, గ్యారెంటీలతో కలిపి) అమాంతం పెరిగి ఏకంగా 9.74 లక్షల కోట్లకు చేరుకుందని ఆ తర్వాత విడుదలైన శ్వేతపత్రాలు మరియు అధికారిక బడ్జెట్ లెక్కలు స్పష్టం చేశాయి.

3. 2024 – 2026 (ప్రస్తుత చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం)

ప్రస్తుత ఆర్థిక పరిస్థితి: 2024 జూన్ లో మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నప్పటికీ, గత ప్రభుత్వం మిగిల్చిన భారీ అప్పుల (?9.74 లక్షల కోట్లు) వడ్డీలు, అసలు చెల్లింపులకే రాష్ట్ర ఆదాయం సరిపోవడం లేదు.

దీనికి తోడు సంక్షేమం మరియు పాలనా నిర్వహణ కోసం ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా రిజర్వ్ బ్యాంక్ (RBI) ద్వారా, బాండ్ల జారీ ద్వారా ఎప్పటికప్పుడు కొత్త అప్పులు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. 2025-2026 వార్షిక బడ్జెట్ అంచనాల ప్రకారం, ప్రజా రుణం ఒక్క సంవత్సరంలోనే మరో లక్ష కోట్ల వరకు పెరుగుతూ, రాష్ట్ర అంతర్గత మరియు బహిర్గత అప్పుల మొత్తం మరింత ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది.

ప్రజాధనం ఎటు పోతోంది? – ప్రజల అసహనం

?రాష్ట్రం విడిపోయిన కొత్తలో లక్ష కోట్లలో ఉన్న అప్పు, నేడు దాదాపు 10 లక్షల కోట్లకు చేరువవుతున్నా సామాన్య ప్రజలకు ఒరిగింది మాత్రం శూన్యమని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న కొద్దీ నాయకులు, పాలకుల ఆస్తులు మాత్రం ఎన్నికల అఫిడవిట్లలో వందల, వేల కోట్లకు ఎగబాకుతున్నాయి. కానీ నిరుద్యోగులకు ఉపాధి లేదు, రైతులు, బీసీలు, వడ్డెరలు కరువుతో అల్లాడిపోతుంటే పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, కేవలం అప్పుల డబ్బులు నాయకుల ఆస్తుల పెంపుదలకే తప్ప ప్రజల బతుకులు మార్చడానికి ఉపయోగపడట్లేదని తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

## ఉప్పల్ పహాడ్ గ్రామ రైతులందరికీ శుభవార్త




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

ఇటీవల జరిగిన వడ్ల కొనుగోలు సమయంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, గౌరవ ఎమ్మెల్యే గారి సహకారంతో, గౌరవ కలెక్టర్ గారి చొరవతో మరియు మన సీసీ మేడం గారి ప్రత్యేక కృషితో మన ఉప్పల్ పహాడ్ గ్రామానికే వడ్ల కొనుగోలు కేంద్రం తీసుకురావడం జరిగింది. ఈ కొనుగోలు కేంద్రం నిర్వహణకు సంబంధించి అవసరమైన ప్రక్రియలు, శిక్షణలో భాగంగా ఈరోజు మహిళా సంఘాల లీడర్లు, సీసీ మేడం గారు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఇకపై మన రైతులు వడ్లు విక్రయించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా, మన గ్రామంలోనే వడ్ల కొనుగోలు కేంద్రం అందుబాటులోకి రావడం రైతులకు ఎంతో సంతోషకరమైన శుభవార్త.

ఈ కేంద్రం ఏర్పాటుకు సహకరించిన గౌరవ ఎమ్మెల్యే గారికి, గౌరవ కలెక్టర్ గారికి, సీసీ మేడం గారికి, మహిళా సంఘాల లీడర్లకు మరియు సంబంధిత అధికారులకు ఉప్పల్ పహాడ్ గ్రామ రైతుల తరఫున మరియు సర్పంచ్ గారి తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు. -- సర్పంచ్ ఎం.డి. ఖలీల్ Uppal Pahad

## ఉప్పల్ పహాడ్ గ్రామ ప్రజలకు నమస్కారం




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

ప్రస్తుతం సరైన వర్షాలు లేక రైతులు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూస్తూ, గ్రామ సర్పంచ్‌గా నా బాధ్యతగా భావించి, దేవుని కృపా కరుణలతో మంచి వర్షాలు కురిసి, పంటలు పండి, మన గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను. తరతరాలుగా మన పెద్దల నుండి వస్తున్న సంప్రదాయం మరియు సెంటిమెంట్ ప్రకారం ఈ సోమవారం "వరదపాశం" కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేస్తున్నాను. తేది: సోమవారం, 21-09-2026

సమయం: సాయంత్రం 4:00 గంటలకు స్థలం: మన ఊరి గుట్ట శివాలయం

మన గ్రామ శ్రేయస్సు కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, రైతులు, యువకులు మరియు గ్రామ ప్రజలందరూ సహకరించి, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. -- సర్పంచ్ ఎం.డి. ఖలీల్Uppal Pahad

## సింహాచలం జగన్ కుటుంబంకు పది లక్షల ఆర్థిక సహాయం అందించినా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ఈ మధ్యనే ఎండపెల్లి మండల అధ్యక్షులు సింహాచలం జగన్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నందున వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున ఆర్థిక సాయం అందించాలని సదుద్దేశంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని కలిసి ఆత్మహత్యకు గల వివరాలని తెలియపరచి,ఆర్థిక సాయం చేయాలని కోరగా వారు వెంటనే స్పందించి ఏలాంటి పరిస్థితి లోనైనా కార్యకర్తలు ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దు అని సూచించి, సింహాచలం జగన్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వాళ్ల కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది అని తెలియపరుస్తూ పది లక్షల రూపాయలు (10,00,000/-) ఆర్థిక సహాయం చేయడం జరిగింది.



మాజి మంత్రి తో పాటు మండల నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి, గాజుల మల్లేశం, మారం జలందర్ రెడ్డి, కల్వల గంగాధర్ రావు, ముత్యం బలరాంరెడ్డి, రాంచందర్ గౌడ్, మాధవరావు, సందీప్, కల్వల తేజ, దూస గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యవంశ రాజుల నుండి శ్రీరామచంద్రుని వంశం వరకు -- శ్రీశైల మహాక్షేత్ర అభివృద్ధికి రాజవంశాల అపూర్వ సేవలు!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

శ్రీశైలం / అమరావతి:

భారతదేశంలోని అత్యంత ప్రాచీనమైన ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలలో శ్రీశైలం ఒకటి. ఇక్కడ శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరామచంద్రుడు మరియు సూర్యవంశపు రాజుల కాలం నాటి నుంచి, ఆ తర్వాత వచ్చిన శాతవాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, చోళులు, కాకతీయులు, రెడ్డి రాజులు, గజపతులు, విజయనగర రాజుల వరకు ప్రతి ఒక్కరూ ఈ మహాక్షేత్రాన్ని ఎలా అభివృద్ధి చేశారు? ఏ రాజవంశం ఏ విధంగా సేవలు అందించింది అనే దానిపై పూర్తి చారిత్రక వివరాలతో కూడిన ప్రత్యేక వార్తా కథనం.

1. శ్రీరామచంద్రుడు మరియు సూర్యవంశపు రాజుల కాలం (పురాణ నేపథ్యం)?హిందూ పురాణాల ప్రకారం, శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరామచంద్రుడు త్రేతా యుగంలో సీతాసమేతంగా శ్రీశైలాన్ని సందర్శించి ఇక్కడ స్వామివారిని పూజించినట్లు ప్రతీతి.

శ్రీరాముడు జన్మించిన సూర్యవంశానికి చెందిన ఇక్ష్వాకు వంశ రాజులు ఈ క్షేత్రాన్ని ఎంతో పవిత్రంగా భావించి, ప్రాచీన కాలంలోనే ఇక్కడ పూజా విధానాలకు పునాదులు వేశారు. ఆ తర్వాత కాలంలో నాగార్జునకొండను ఏలిన ఇక్ష్వాక రాజులు కూడా ఈ క్షేత్రాన్ని అభివృద్ధి చేయడానికి భూములను కానుకలుగా సమర్పించారు.

2. శాతవాహనులు ఢ పల్లవుల కాలం (మొట్టమొదటి చారిత్రక నిర్మాణాలు)

శాతవాహనులు (క్రీ.శ. 1-3 శతాబ్దాలు): శ్రీశైల క్షేత్రానికి మొట్టమొదటి శాసన ఆధారాలు మరియు చారిత్రక గుర్తింపు శాతవాహనుల కాలం నాటిది. నాటి రాజులు ఈ కొండ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించి, భక్తుల రాకపోకలకు మార్గాలను సుగమం చేశారు.

పల్లవ రాజులు: కంచెని కేంద్రంగా చేసుకుని పరిపాలించిన పల్లవ రాజులు శ్రీశైల మల్లన్నకు పెద్ద ఎత్తున బంగారు, వెండి కానుకలను సమర్పించారు. పల్లవుల కాలంలోనే ఇక్కడ ఆలయ ప్రాంగణాన్ని విస్తరించే పనులు ప్రారంభమయ్యాయి.

3. చోళులు ఢ చాళుక్యుల హయాంలో రాతి కట్టడాలు?చాళుక్య రాజులు: శ్రీశైల చరిత్రలో చాళుక్యుల కాలం ఎంతో ప్రాముఖ్యమైనది. వారు అడవుల మధ్య ఉన్న ఈ క్షేత్రాన్ని వెలికితీసి, గర్భగుడిని మరియు అర్ధమంటపాన్ని అత్యంత బలమైన రాతి కట్టడాలుగా పునర్నిర్మించారు.






చోళ రాజులు: రాజరాజ చోళుడు మరియు కులోత్తుంగ చోళుడి కాలంలో తమిళనాడు తదితర దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు శ్రీశైలానికి వచ్చేలా ఏర్పాట్లు జరిగాయి. స్వామివారి నిత్య పూజలకు శాశ్వత నిధులు కేటాయిస్తూ నాటి చోళ రాజులు శాసనాలు వేయించారు.

4. కాకతీయ సామ్రాజ్యం -- రాణి రుద్రమదేవి ఢ ప్రతాపరుద్రుడు

కాకతీయుల కాలంలో శ్రీశైల క్షేత్రం శైవమతానికి ప్రధాన పీఠంగా విరాజిల్లింది.

రాణి రుద్రమదేవి మరియు ప్రతాపరుద్రుడు ఈ క్షేత్రాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో అభివృద్ధి చేశారు.

కాకతీయుల సేనాధిపతులు కొండపైకి భక్తులు సులభంగా నడుచుకుంటూ వెళ్లడానికి రాతి మెట్ల మార్గాలను, నీటి కోసం కోనేర్లను నిర్మించారు. అనేక ఉపాలయాలను ఏర్పాటు చేసి శైవ సంస్కృతిని విస్తరించారు.

5. రెడ్డి రాజుల స్వర్ణయుగం (కొండవీడు ఢ కొండపల్లి రాజులు)

శ్రీశైల క్షేత్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంలో రెడ్డి రాజుల (ప్రోలయ వేమారెడ్డి తదితరులు) పాత్ర అసాధారణమైనది.

కృష్ణానది దాటి అప్పుడు శ్రీశైలానికి చేరుకోవడం భక్తులకు చాలా కష్టంగా ఉండేది. దానిని గమనించిన రెడ్డి రాజులు పాతాళ గంగ వైపు వెళ్లేందుకు సురక్షితమైన రాతి మెట్లను నిర్మించారు.

కృష్ణా నదిపై ప్రయాణ సౌకర్యాలు కల్పించారు. ఆలయానికి గోపురాలు, ప్రాకారాలు నిర్మించి, నిత్య అన్నదాన నిర్వహణ కోసం పెద్ద ఎత్తున అగ్రహారాలను దానంగా ఇచ్చి ఆదుకున్నారు.

6. ఒడిశా గజపతులు (కటక్ రాజులు) చేసిన సేవలు

కటక్ (ఒడిశా) ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలించిన గజపతి రాజులు (ముఖ్యంగా ప్రతాపరుద్ర గజపతి కాలంలో) శ్రీశైల మల్లన్నను విశేషంగా కొలిచారు.

గజపతులు తమ దండయాత్రల సమయంలో కూడా ఈ క్షేత్రాన్ని ఎంతో పవిత్రంగా భావించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రక్షణ కల్పించారు.

ఆలయానికి అత్యంత విలువైన రత్న ఖచిత ఆభరణాలను, కిరీటాలను సమర్పించారు. ఒడిశా శిల్పకళా ప్రభావం ఇక్కడి కొన్ని నిర్మాణాలపై స్పష్టంగా కనిపిస్తుంది.

7. విజయనగర సామ్రాజ్యం -- శ్రీకృష్ణదేవరాయలు

విజయనగర రాజుల కాలంలో శ్రీశైల మహాక్షేత్రం భారతదేశంలోనే అత్యంత వైభవంగా వెలుగొందింది. మహా వీరుడైన శ్రీకృష్ణదేవరాయలు శ్రీశైలాన్ని స్వయంగా సందర్శించి, ఇక్కడ భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టారు.

ఆయన తన విజయాలకు గుర్తుగా ఇక్కడ 'వీర శిరోమంటపం' మరియు తూర్పు గోపురాన్ని నిర్మించారు. రాయల కాలంలో స్వామివారికి జరిగే కైంకర్యాలు అంబరాన్ని తాకేలా నిర్వహించబడ్డాయి.

8. మరాఠా చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవలు

మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ శ్రీశైల క్షేత్రంపై అమితమైన భక్తి కలిగి ఉండేవారు.

క్రీ.శ. 1667 లో శివాజీ స్వయంగా శ్రీశైలాన్ని సందర్శించి, అప్పటికి శిథిలావస్థకు చేరుకున్న ఆలయ దక్షిణ గోపురాన్ని, ప్రాకారాలను అత్యంత సుందరంగా పునర్నిర్మించారు.

ఆలయ పరిపాలన సక్రమంగా జరిగేలా కొన్ని ధర్మ పద్ధతులను ఏర్పాటు చేశారు. ఇక్కడ కొన్ని రోజులు ఉండి ధ్యానం చేసిన శివాజీ జ్ఞాపకార్థం నేటికీ శ్రీశైలంలో 'శివాజీ స్మారక గోపురం' ఆయన భక్తికి ప్రతీకగా నిలుస్తోంది.

ముగింపు:

శ్రీరామచంద్రుని కాలం నాటి సూర్యవంశపు రాజుల నుంచి ప్రారంభించి, శాతవాహనులు, చోళులు, కాకతీయులు, రెడ్డి రాజులు, గజపతులు, విజయనగర రాజులు మరియు ఛత్రపతి శివాజీ వరకు ప్రతి ఒక్కరూ ఎవరి కాలంలో వారు ఈ మహాక్షేత్రాన్ని కాపాడుకుంటూ, ఎంతో అభివృద్ధి చేస్తూ వచ్చారు. ఎన్నో దండయాత్రలను తట్టుకుని నిలిచిన ఈ దివ్య క్షేత్రం నేడు మనందరికీ గొప్ప చారిత్రక, ఆధ్యాత్మిక సంపదగా విరాజిల్లుతోంది.

## కలియుగ వైకుంఠం తిరుమల దివ్య క్షేత్రం: శ్రీనివాసుడి స్వయంభూ విశేషాలు మరియు భూలోక అవతరణ పూర్తి పురాణ కథా విశేషాలు!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

అమరావతి / తిరుమల:

భారతదేశ ఆధ్యాత్మిక రాజధానిగా, కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి క్షేత్ర చరిత్ర అత్యంత ప్రాచీనమైనది మరియు పవిత్రమైనది. శేషాచలం కొండలపై కొలువుదీరిన ఆ కలియుగ ప్రత్యక్ష దైవం వెలసిన తీరు, స్వయంభూ విశేషాలు మరియు సాక్షాత్తు శ్రీమహావిష్ణువు భూలోకానికి ఎందుకు రావాల్సి వచ్చిందనే అంశంపై పూర్తి వివరాలతో కూడిన ప్రత్యేక వార్తా కథనం.


1. అసలు స్వయంభూ విశేషాలు... ఆ చరిత్ర ఎన్ని వందల సంవత్సరాలది?

స్వయంభూ మూర్తి: తిరుమల గర్భగుడిలో వెలసిన శ్రీవారి ప్రధాన మూలవిగ్రహం మానవ నిర్మితం కాదు. ఏ శిల్పి చేతనూ చెక్కబడకుండా, భూమి నుండి దానంతట అదే వెలసిన దివ్యమైన 'స్వయంభు మూర్తి' ఇది.

కాలం ఎంత?: హిందూ పురాణాల ప్రకారం, ఈ సృష్టిలో స్వయంగా వెలసిన స్వయంవ్యక్త క్షేత్రాలలో తిరుమల ఒకటి. కలియుగ ఆరంభం నుంచే (సుమారు 5,000 సంవత్సరాలకు పైగా) ఈ క్షేత్రం భక్తుల పూజలందుకుంటోంది.

చారిత్రక ఆధారాలు: చారిత్రక శాసనాల ప్రకారం సా.శ. 8వ శతాబ్దం నుండి పల్లవులు, చోళులు, యాదవ రాయలు మరియు ప్రసిద్ధ విజయనగర సామ్రాజాన్ని ఏలిన శ్రీకృష్ణదేవరాయల కాలం నాటికీ ఈ ఆలయం ఎంతో వైభవంగా ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలున్నాయి. కాలానుగుణంగా ఎంతో మంది రాజులు, రాణులు ఈ ఆలయాన్ని జీర్ణోద్ధరణ చేస్తూ, ఆనంద నిలయానికి బంగారు తాపడాలు వేసి మరింత వైభవంగా తీర్చిదిద్దుకుంటూ వచ్చారు.

2. శ్రీనివాసుడు భూమి మీదకి ఎందుకు వచ్చాడు? (అసలు కారణం ఢ ఇతిహాసం)



శ్రీమహావిష్ణువు వైకుంఠం వీడి భూలోకానికి శ్రీనివాసుడిగా రావడానికి ప్రధానంగా కొన్ని దైవిక సంఘటనలు మరియు ధర్మ స్థాపన నేపథ్యం కారణం అయ్యాయి. ఆ పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

భృగు మహర్షి ఆగ్రహం -- లక్ష్మీదేవి అలిక:

ఒకసారి మునులందరూ కలిసి త్రిమూర్తులలో (బ్రహ్మ, విష్ణు, మహేశ్వర) ఎవరు గొప్పవారనే దానిపై మీమాంసకు వచ్చి, పరీక్షించమని భృగు మహర్షిని పంపుతారు. భృగువు వైకుంఠానికి వెళ్లేసరికి శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. తనను వెంటనే గమనించలేదని ఆగ్రహించిన మహర్షి, విష్ణువు వక్షస్థలంపై (లక్ష్మీదేవి నివసించే స్థానంపై) తన కాలితో తంతుతాడు. అయినప్పటికీ విష్ణువు కోపగించుకోకుండా, మహర్షి పాదాలు వత్తుతూ ఆయనకు సేవ చేస్తాడు. ఇది చూసి అవమానపడిన లక్ష్మీదేవి (మహాలక్ష్మి), తనను గౌరవించని ఆ చోట ఉండలేనంటూ వైకుంఠాన్ని విడిచి భూలోకానికి వచ్చి కొల్హాపూర్‌లో తపస్సు చేసుకుంటుంది.

భూలోకంలో శ్రీవారి అన్వేషణ:

మహాలక్ష్మి విడిచి వెళ్లడంతో ఆమెను వెతుకుంటూ, విరహవేదనతో శ్రీమహావిష్ణువు వైకుంఠాన్ని విడిచి భూలోకానికి వస్తాడు. లక్ష్మీదేవి జాడ దొరకకపోవడంతో, ఆయన తిరుమల కొండలపై ఉన్న ఒక పుట్టలో కూర్చుని కఠినమైన తపస్సు ఆరంభిస్తాడు. ఆహారం, నీరు లేకుండా కేవలం తపస్సులో లీనమైపోతాడు.

బ్రహ్మ-మహేశ్వరుల జోక్యం ఢ ఆవు రూపం:

భగవానుడి తపస్సు లోకాన్ని కాపాడటం కోసం మరియు తదుపరి లీలల కోసం, బ్రహ్మదేవుడు మరియు శివుడు భూలోకానికి వచ్చి గోవు (ఆవు) మరియు దూడ రూపాలు ధరిస్తారు. ఆ గోవును చోళరాజు మేతకు పంపగా, అది ప్రతిరోజూ తిరుమల కొండపై ఉన్న శ్రీవారి పుట్టపై తన పాలను దారబోస్తుంటుంది. ఇది గమనించిన గోపాలకుడు కోపంతో గొడ్డలితో ఆవుపై దాడి చేయబోగా, ఆ దెబ్బ పుట్టలో తపస్సు చేస్తున్న శ్రీనివాసునికి తగులుతుంది. ఆ దెబ్బతో శ్రీవారు పుట్టలో నుంచి బయటికి వచ్చి ప్రత్యక్షమవుతారు.

పద్మావతి పరిణయం ఢ కుబేరుని అప్పు:

ఆ తరువాత కాలంలో ఆకాశరాజు కుమార్తె పద్మావతి దేవిని శ్రీనివాసుడు గాంధర్వ వివాహం చేసుకుంటాడు. ఈ వైభవమైన వివాహం కోసం శ్రీనివాసుడు ధనరాశుల దేవుడైన కుబేరుని వద్ద విపరీతంగా అప్పు చేస్తాడు. కలియుగంలో భక్తులు సమర్పించే కానుకల ద్వారా వచ్చే వడ్డీతోనే స్వామివారు ఆ అప్పును తీరుస్తున్నారని, అందుకే తిరుమల శ్రీవారు ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన దైవంగా పూజలందుకుంటున్నారని ప్రగాఢ నమ్మకం.

ముగింపు:

కలియుగంలో మానవులను కష్టాల నుండి రక్షించడానికి, భక్తుల తప్పులను మన్నించి అనుగ్రహించడానికి సాక్షాత్తు శ్రీమహావిష్ణువే శ్రీనివాసుడిగా తిరుమలలో వెలశాడని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. అందుకే ఈ క్షేత్రాన్ని 'కలియుగ వైకుంఠం' అని పిలుస్తారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివి నిట్ పరీక్షలో పాస్ అయి రామగుండం సిమ్స్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించిన రామాజీపేట్ కనికరపు అంజలి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రైవేట్ పాఠశాలలో చదివి నా వారి కన్నా ఎక్కువ మార్కులు సాధించి నేను కూడా డాక్టర్ అవుతాను అని తన చిన్ననాటి కలను సాధించుకున్న కనికరపు అంజలి

చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలి అనే లక్ష్యాన్ని పెట్టుకుని రామజి పేట గ్రామానికి చెందిన అంజలి తన కళను సహకారం చేసింది కష్టపడి చదివి పట్టుదలతో ముందుకు సాగిన ఆమె తాజాగా నిర్వహించిన నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి రామగుండంలోని సిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ సాధించింది జగిత్యాల జిల్లా రామాజీపేట గ్రామానికి చెందిన కానీకారపు రాజేష్ సునీత దంపతులకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె



అంజలి చిన్నప్పటి నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఆమె అనంతరం గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతిలో 9.8 ప్రతిభను చాటి అనంతరం గురుకుల పాఠశాల ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి చదువులో మంచి ప్రతిభ కనబరుస్తు చిన్ననాటి నుంచి వైద్య వృత్తిపై ఆసక్తి పెంచుకున్నాది డాక్టర్ కావాలి అనే లక్ష్యంతో నీట్ ప్రవేశపరిక్షకు సిద్ధమైంది ప్రత్యేక కోచింగ్ తీసుకొని క్రమశిక్షణతో చదువుతూ ఎంబిబిఎస్ లో స్వీట్ సాధించడం జరిగింది. ఈ విషయంలో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు హర్షం వెలిబుచ్చారు ప్రభుత్వ పాఠశాల గురుకుల విద్యతోనే తన ప్రతిభను చాటుకుని వైద్య వైద్య లో సీటు సాధించడం పట్ల గ్రామస్తులు అంజలిని అదే గ్రామానికి చెందిన దుగ్యాల విద్యాసాగర్ రావు, దుగ్యాల రాజేశ్వరరావు, కొత్తకొండ రవి గౌడ్, కొత్తకొండ రాజు గౌడ్, నాగెల్లిగంగారం లు అభినందించారు

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం ,సెప్టెంబర్,19, 2026

www.trinetnews.com

## భీరం లక్ష్మారెడ్డి గారి భౌతికకాయానికి పూలమాలతో నివాళులు అర్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి తండ్రి భీరం లక్ష్మారెడ్డి గారు మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి లక్ష్మారెడ్డి గారి భౌతిక కాయానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే భిరం హర్షవర్ధన్ రెడ్డి ని మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించి లక్ష్మారెడ్డి గారి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## అమ్రాబాద్ ఎమ్మార్పీఎస్ & ఎంఎస్పి మహాజన సోషలిస్ట్ పార్టీ నూతన మండల కమిటీలు ఎన్నిక





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

ఈ రోజు అమ్రాబాద్ మండలం కేంద్రం ఎంకె ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎమ్మార్పీఎస్ , మహాజన్ సోషలిస్ట్ పార్టీ నూతన కమిటీలు ఎన్నిక సమావేశం జిల్లా నాయకులు మండల ఇంచార్జి కొయ్యల వెంకటేష్ మాదిగ అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మద్దిలేటి మాదిగ ఎమ్మార్పీఎస్ తాజా మాజీ జిల్లా అధ్యక్షులు టైగర్ రాజు మాదిగ గారు హాజరై మాట్లాడుతూ...

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు 30 యేండ్లు పోరాటం చేసి సాధించిన రిజర్వేషన్ ఫలాలు మాదిగ, మాదిగ ఉపకులాలు విద్య, ఉద్యోగ, రాజకీయ, శంక్షేమ రంగాల్లో వినియోగించుకోవాలని గుర్తు చేశారు... మాదిగలు భవిష్యత్తు ఉద్యమాలకు సిద్దగా ఉండాలని అంతిమంగా రాజ్యాధికారం వైపు ప్రయాణం చేయాలనీ తెలియజేశారు.

ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర నాయకులు సౌటా కాశీం మాదిగ ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బుక్కపురం మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్, పదర మండల అధ్యక్షుడు ఎలిమినేటి సంజీవ మాదిగ

ఎంఎస్పి పదర మండల అధ్యక్షులుకొయ్యల నిరంజన్ మాదిగ సీనియర్ నాయకులు తాడం మల్లన్న. ఆలేటి బాలురాజు బర్పటి బాలయ్య. చౌట బాలరాజ్ . సింగర్ కర్ణం సుధాకర్. మద్దిమడుగు మల్లేష్. కాంపల్లి పర్వతాలు.వెంకటయ్య.కొయ్యల శివ కొయ్యల నాగరాజు. కాంపెల్లి ఆంజనేయులు. కొయ్యల ఈశ్వర్. చాట్ల ప్రకాష్ కొయ్యల గణేష్.బర్పటి వెంకటేష్. కాంపెల్లి వెంకటేష్ ఎంఎస్పి జిల్లా మాజీ అధికార ప్రతినిధి రాజమౌళి వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా:కొయ్యల రమేష్ మాదిగ ప్రధానకార్యదర్శి చిలుముల శివప్రసాద్.కొయ్యల చంద్రమౌళి ఉపాధ్యక్షులు

## రాజధాని అమరావతిలో వేగవంతమైన రెండో విడత భూసమీకరణ: పెదమద్దూరులో 75 శాతం పూర్తి!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో భాగంగా రెండో విడత భూసమీకరణ ప్రక్రియ అత్యంత వేగంగా కొనసాగుతోంది. పల్నాడు జిల్లా, అమరావతి మండలం పరిధిలోని పెదమద్దూరు గ్రామంలో భూసమీకరణ ప్రక్రియ దాదాపు 75 శాతం పూర్తయినట్లు ఏపీ సీఆర్‌డీఏ అధికారులు అధికారికంగా వెల్లడించారు.

?ఈ గ్రామంలో మొత్తం 1,018 ఎకరాల భూమిని సమీకరించాలని ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా, ఇప్పటివరకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుమారు 764.23 ఎకరాల భూమిని అందజేశారు. భూములు ఇచ్చిన ప్రతి రైతుకు సకాలంలో కౌలు చెల్లించేలా మరియు ప్రభుత్వపరంగా అందవలసిన ప్రయోజనాలు



తక్షణమే అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రైతుల సహకారంతో అమరావతి రెండో విడత భూసమీకరణ ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముందుకు సాగుతోంది.

## బాపట్ల జిల్లాలో బీసీల ఆవేదన: రాజకీయ పార్టీల తీరుపై వడ్డెర సంఘాల ఆగ్రహం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

బాపట్ల: ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో తెరపైకి వస్తున్న రిజర్వేషన్ల హామీలు కేవలం కల్లబొల్లి మాటలేనని బీసీ, వడ్డెర సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ఏడాదులుగా కరువు పరిస్థితులతో అల్లాడిపోతున్నామని, ఉపాధి లేక వలసలు వెళ్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలొస్తేనే 35 శాతం రిజర్వేషన్లు అంటూ మసిపూసి మారేడుకాయ చేయడానికి చూస్తున్నారే తప్ప, ఆచరణలో ఒరిగిందేమీ లేదని విమర్శించారు.

ఇటు వైపు జగన్‌ను, అటు వైపు చంద్రబాబును నమ్ముకోవడం వల్ల ఒరిగేదేమీ లేదని బీసీ నేతలు స్పష్టం చేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని బీసీ కులాలన్నీ కళ్లు తెరవాలని, ఒకే తాటిపైకి వచ్చి సొంతంగా ఒక బీసీ రాజకీయ పార్టీని స్థాపించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

వడ్డెరలతో పాటు సమస్త బీసీ కులస్తులు ఐక్యమైతేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని, త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రాజకీయ పార్టీ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన వెలువడుతుందని బీసీ సంఘాల అధ్యక్షులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు హెచ్‌సీఎల్ టెక్‌బీ శిక్షణ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు హెచ్‌సీఎల్ టెక్‌బీ సంస్థ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజవల్లీ తెలిపారు. సెప్టెంబరు 19న ఉదయం 11 గంటలకు రిషి మల్టీమీడియా కంప్యూటర్ ఎడ్యుకేషన్ కేంద్రంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

2025--26 విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. ఎంపీసీ విద్యార్థులు గణితంలో 80 శాతం మార్కులు, సీఈసీ, బైపీసీ విద్యార్థులు మొత్తం 80 శాతం మార్కులతో పాటు ఒక్కో సబ్జెక్టులో కనీసం 75 శాతం మార్కులు సాధించి ఉండాలని తెలిపారు.

అర్హత ఉన్న విద్యార్థులు హెచ్‌సీఎల్ టెక్‌బీ సాఫ్ట్‌వేర్ శిక్షణతో పాటు ఇంటర్మీడియట్ స్థాయి పరీక్షలు, ఇంటర్వ్యూలు, ఆధార్ కార్డు తదితర ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 63032 07394 నంబరులో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.ఖ

## గోమాతకు జాతీయ జంతువు హోదా కల్పించాలని డిమాండ్: పంచకోటి పరమాత్ముల నివాసమైన గోవును రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

అమరావతి:భారతీయ సంస్కృతిలో మరియు సనాతన ధర్మంలో గోవుకు అత్యంత పవిత్రమైన స్థానం ఉంది. గోవును సర్వదేవతా స్వరూపంగా, “కోటి పరమాత్ముల నివాసంగా” బావించి పూజిస్తాము.ఆవుపాలు,మూత్రం,పేడ(పంచగవ్యాలు) అనాదిగా ఆరోగ్యానికి, వ్యవసాయానికి ఎంతో మేలు చేస్తున్నాయి.అయితే, గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలనే డిమాండ్ చాలా కాలంగా వ్యక్తమవుతున్నప్పటికీ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని అధికారికంగా జాతీయ జంతువుగా ప్రకటించకపోవడానికి కొన్ని కారణాలు మరియు చట్టపరమైన అంశాలు ఉన్నాయి:

ప్రస్తుత జాతీయ జంతువు: ప్రస్తుతం భారతదేశపు జాతీయ జంతువుగా ‘రాయ్ బెంగాల్ టైగర్’ (పులి) కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడాలనే ఉద్దేశంతో 1973లో




పులిని జాతీయ జంతువుగా ఎంపిక చేశారు.

రాష్ట్రాల పరిధిలోని అంశం: మన రాజ్యాంగం ప్రకారం ‘వ్యవసాయం మరియు పశుపోషణ’ అనేది రాష్ట్ర జాబితా కిందకు వస్తుంది. అందుకే గోవధ నిషేధంపై కేంద్రం కంటే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చట్టాలు చేసుకునే వెసులుబాటు ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ‘ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధ మరియు పశువుల సంరక్షణ చట్టం’ అమల్లో ఉంది. దీని ప్రకారం రాష్ట్రంలో ఆవులు మరియు దూడల వధ పూర్తిగా నిషేధించబడింది.

భారతదేశ లౌకిక స్వభావం: మన దేశం భిన్న సంస్కృతులు, ఆచారాలు కలిగిన దేశం. జాతీయ చిహ్నాలు మరియు జంతువులను ఎంపిక చేసేటప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న భిన్న సామాజిక, సాంస్కృతిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాల్సి ఉంటుంది.చట్టపరమైన మరియు పాలనాపరమైన సవాళ్లు: జాతీయ జంతువుగా మారుస్తూ చట్టం చేయడం వల్ల దేశవ్యాప్తంగా ఏకరీతి చట్టాలను అమలు చేయడంలో కొన్ని పరిపాలనాపరమైన ఇబ్బందులు తలెత్తవచ్చనే అభిప్రాయం ప్రభుత్వ వర్గాల్లో ఉంది.అయినప్పటికీ, హిందూ ధర్మానికి మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రతీక అయిన గోవును సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. రాష్ట్ర స్థాయిలో గోవుల రక్షణకు చట్టపరమైన కఠిన చర్యలు అమల్లో ఉన్నాయి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉత్సాహంగా ముగిసిన ఎస్ఐపీబీ మరియు సీఆర్‌డీఏ అత్యున్నత స్థాయి సమావేశాలు!


ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

అమరావతి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడం మరియు రాజధాని నిర్మాణ పనులకు మరింత ఊతమివ్వడమే లక్ష్యంగా ప్రభుత్వంలోకీలకపరిణామాలుచోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగానే అమరావతిలో శుక్రవారం ఉదయం పదకొండు గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) అత్యున్నత స్థాయి సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

1. ఎస్ఐపీబీ సమావేశంలో భారీ పెట్టుబడులకు ఆమోదం

రాష్ట్రంలోకి నూతన పరిశ్రమలను ఆకర్షించేందుకు, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో వివిధ ప్రముఖ పారిశ్రామిక సంస్థల నుండి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రానికి



రాబోయే పరిశ్రమలకు అవసరమైన రాయితీలు, అనుమతులు మరియు మౌలిక వసతుల కల్పనపై స్పష్టమైన మార్గదర్శకాలను ఖరారు చేస్తూ పలు కీలక ప్రాజెక్టులకు ఈ మండలి అధికారికంగా ఆమోదం తెలిపింది.

2. సీఆర్‌డీఏ సమావేశం -- రాజధాని నిర్మాణ పనుల వేగవంతం

ఎస్ఐపీబీ సమావేశం ముగిసిన వెంటనే, మధ్యాహ్నం రెండు గంటలకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) అత్యవసర అథారిటీ సమావేశం ప్రారంభమైంది. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులను మళ్లీ గాడినపెట్టి, ఎక్కడికక్కడ నిలిచిపోయిన మరియు మందగించిన భవనాలు, రోడ్లు, డ్రైనే వ్యవస్థ వంటి మౌలిక వసతుల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు. రాజధాని రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, తాత్కాలిక మరియు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగుల వసతి గృహాల నిర్మాణం, మరియు హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయ ప్రాంతాల అభివృద్ధిని నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ముగింపు:

ఒకే రోజు రాష్ట్ర పెట్టుబడులు మరియు రాజధాని అభివృద్ధిపై వరుసగా రెండు అత్యున్నత సమావేశాలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వం తన ప్రాధాన్యతలను స్పష్టం చేసింది. పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఆర్థిక వృద్ధిని సాధిస్తూనే, మరోవైపు అమరావతి నిర్మాణ పనులను పరుగులు పెట్టించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేస్తున్నాయని రాజకీయ మరియు ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీ రాజకీయాల్లో అనూహ్య పరిణామం: వైవీ సుబ్బారెడ్డి, బాలినేనితో వైఎస్ విజయమ్మ కీలక చర్చలు -- పూర్తి విశ్లేషణ!



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

అమరావతి:

ఆంధ్రప్రదేశ్ రాజకీయ రంగంలో ఊహించని పరిణామాలువేగంగామారుతున్నాయివైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) రాజకీయాల్లోకి వైఎస్ విజయమ్మ పునఃప్రవేశం మరియు కుటుంబ వ్యవహారాలపై ఆమె తీసుకుంటున్న చొరవ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీలో, అలాగే కుటుంబ పరంగా గతంలో చోటుచేసుకున్న కొన్ని మనస్పర్థలు, పరిణామాలను చక్కదిద్దే బృహత్తర బాధ్యతను విజయమ్మ తన భుజానికెత్తుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

1. కుటుంబ మరియు పార్టీ విభేదాలను చక్కదిద్దే ప్రయత్నాలు

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుండి పార్టీకి, కుటుంబానికి వెన్నెముకగా నిలిచిన వైఎస్ విజయమ్మ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కీలక భూమిక పోషిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలో గత కొంతకాలంగా తలెత్తిన అంతర్గత విభేదాలు, ముఖ్య నేతల మధ్య దూరం పెరగడం వంటి పరిణామాలు పార్టీ బలాన్ని దెబ్బతీస్తాయనే ఉద్దేశంతో ఆమె రంగంలోకి దిగినట్లు రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కుటుంబ పెద్దగా అందరినీ సమన్వయం చేస్తూ, పార్టీని మళ్లీ పటిష్టమైన మార్గంలో నడిపించేందుకు ఆమె ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

2. వైవీ సుబ్బారెడ్డి, బాలినేని శ్రీనివాస రెడ్డితో ప్రత్యేక మంతనాలు

ఈ పరిణామాల్లో భాగంగానే వైఎస్సార్‌సీపీ కీలక నేతలు వైవీ సుబ్బారెడ్డి మరియు బాలినేని శ్రీనివాస రెడ్డి మధ్య ప్రత్యేక చర్చలు జరిగాయని రాజకీయ వర్గాల్లో తీవ్ర ప్రచారం జరుగుతోంది. పార్టీ వీడిన లేదా పార్టీ అధిష్టానంతో కొంతకాలంగా అర్నుకతతో ఉంటున్న సీనియర్ నాయకులను మళ్లీ పార్టీ వైపునకు తిప్పడంలో భాగంగా ఈ భేటీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ముఖ్యంగా, వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా, సుదీర్ఘకాలం పాటు పార్టీలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన బాలినేని శ్రీనివాస రెడ్డిని తిరిగి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించే విషయమై తీవ్రమైన కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. బాలినేనిని మళ్లీ పార్టీలోకి తీసుకురావడానికి వైఎస్ విజయమ్మ స్వయంగా చొరవ తీసుకుని, ఇరువర్గాల మధ్య సమన్వయ బాధ్యతలు పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది.

3. ఏపీ రాజకీయాలపై ఈ పరిణామాల ప్రభావం

సార్వత్రిక ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో, సీనియర్ నేతల రాకపోకలు మరియు పార్టీ అంతర్గత ఐక్యత అత్యంత కీలకంగా మారాయి. ఈ తరుణంలో వైఎస్ విజయమ్మ నేరుగా జోక్యం చేసుకుని పార్టీ నేతలను ఒక్కతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుండటం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

బాలినేని లాంటి సీనియర్ నేత తిరిగి పార్టీ గూటికి చేరితే అది ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి నైతిక బలాన్ని చేకూరుస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ చర్చలు ఏ కొలిక్కి వస్తాయి, వైఎస్ విజయమ్మ చొరవ ఏ మేరకు ఫలితాలను ఇస్తుంది అనేది ఏపీ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరంగా మారింది.

## పల్నాడు జిల్లా మాచర్ల - గురజాల ప్రాంతంలోని చారిత్రక దైద శివాలయం:

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

పల్నాడు జిల్లా అనగానే మనకు చారిత్రక ప్రసిద్ధి గాంచిన యుద్ధాలు, వీరభూములు, నాటి హైహయ రాజుల కాలం నాటి కట్టడాలు గుర్తుకు వస్తాయి. పల్నాడు గడ్డపై వెలసిన ఎన్నో పురాతన ఆలయాలు ఇక్కడి ఘనమైన చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. అందులోనూ మాచర్ల - గురజాల ప్రాంతాల పరిధిలో, ప్రసిద్ధ చారిత్రక ప్రదేశమైన దైద గ్రామంలో వెలసిన ప్రాచీన దైద శివాలయం చరిత్ర అత్యంత విశిష్టమైనది, ఆధ్యాత్మిక ప్రాధాన్యత సంతరించుకున్నది.

దైద శివాలయం - చరిత్ర మరియు నేపథ్యం:

చరిత్రకారుల అంచనా ప్రకారం, పల్నాడు ప్రాంతం వెయ్యి సంవత్సరాలకు పైగా ఘనమైన చరిత్ర కలిగి ఉంది. బ్రహ్మనాయుడు కాలం నాటి పల్నాడు యుద్ధ (1176 - 1182 క్రీ.శ) చరిత్రతో దైద ప్రాంతానికి విడదీయరాని సంబంధం ఉంది. ఈ దైదలో వెలసిన శివాలయం శతాబ్దాల నాటి శిల్పకళా సంపదను, నాటి వైభవానికి ఆనవాళ్లను కలిగి ఉంది. దాదాపు 700 నుంచి 800 సంవత్సరాల నాటి చారిత్రక నేపథ్యం ఉన్న ఈ ఆలయం పూర్వ కాలంలో ఎంతో



వైభవంగా విరాజిల్లింది.

స్వయంభూ లింగమా లేక ప్రతిష్టించిందా - పూర్తి వివరాలు:

స్థానిక చరిత్ర, పెద్దల కథనాలు మరియు ఆలయ విశేషాల ప్రకారం, దైద శివాలయంలోని శివలింగం అప్పట్లో దైవికంగా వెలసిన స్వయంభూ లింగం గా భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. మానవ ప్రమేయం లేకుండా భూమి నుండి వెలసినట్లు చెప్పబడే ఈ స్వయంభూ లింగాన్ని కాలక్రమేణా నాటి రాజులు, స్థానిక భక్తులు మరింత అభివృద్ధి చేసి ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. కొన్ని చారిత్రక ఆధారాల ప్రకారం శతాబ్దాల క్రితం ఈ ప్రాంతాన్ని పాలించిన రాజులు లేదా స్థానిక ప్రముఖులు ఈ క్షేత్రాన్ని పునరుద్ధరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించడానికి అనువుగా శాశ్వత ప్రతిష్టా రూపంలో తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. నాటి నుంచి నేటి వరకు ఈ స్వయంభూ క్షేత్రం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతోంది.

నదీతీర విశేషాలు - ప్రత్యేకతలు:

కృష్ణా నదీ పరీవాహక ప్రాంతానికి దగ్గరగా ఉండటం వల్ల ఈ దైద ప్రాంతం మరింత ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంతో అలరారుతోంది. ఇక్కడ లభించిన కొన్ని పురాతన శాసనాలు, నిర్మాణ శైలి నాటి శిల్పుల అద్భుత నైపుణ్యానికి అద్దం పడుతున్నాయి.

?మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పల్నాడు జిల్లాలోని ఈ చారిత్రక దైద శివాలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పల్నాటి యుద్ధ భూమిగా ప్రసిద్ధి చెందిన దైద గడ్డపై వెలసిన ఈ దైద శివాలయం ఇక్కడి సాంస్కృతిక, చారిత్రక వారసత్వానికి తలమానికంగా నిలుస్తోంది.

# ట్రాన్స్‌కో ఉద్యోగి కుటుంబానికి 1 కోటి బీమా చెక్కు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 18:**
విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన టీజీ ట్రాన్స్‌కో ఉద్యోగి మహమ్మద్ ముజాహిద్ కుటుంబానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ. 1 కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. అసెంబ్లీలోని తన చాంబర్‌లో మృతుడి తల్లి (నామిని)కి ఈ పరిహారాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందజేశారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరులోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో జూనియర్ లైన్‌మన్ గా పనిచేస్తున్న మహమ్మద్ ముజాహిద్ (26) 2025 నవంబర్ 5న నైట్ షిఫ్ట్ ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళ్తుండగా జరిగినరోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం, టీజీ ట్రాన్స్‌కో ఉద్యోగులకు ఎస్‌బీఐ శాలరీ ప్యాకేజీ కింద కల్పిస్తున్న ప్రమాద బీమా పథకంలో భాగంగా



బాధితుడి కుటుంబ సభ్యులు 2026 ఫిబ్రవరిలో క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. శాఖాపరమైన ప్రక్రియ వేగవంతం చేసి, ఆగస్టు 20న రూ. 1 కోటి పరిహారాన్ని మృతుడి తల్లి ఖాతాకు సకాలంలో జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

# ఉద్యోగం కంటే ఊరి అభివృద్ధికే ప్రాధాన్యం




- ఏడాదికి రూ.10 లక్షల వేతనాన్ని వదిలి సర్పంచ్‌గా బాధ్యతలు.. సిరిపెల్లి హెచ్‌లో సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న యువ నాయకత్వం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 18:**
చదువు పూర్తయిన వెంటనే మంచి ఉద్యోగం.. ఏడాదికి సుమారు రూ.10 లక్షల వేతనం.. సుఖవంతమైన ఉద్యోగ జీవితం కళ్లముందున్నా సొంత ఊరి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఆ ఉద్యోగాన్ని వదిలి గ్రామ పాలనలోకి అడుగుపెట్టారు సిరిపెల్లి హెచ్ సర్పంచ్ ఆరేపల్లి సతీష్‌కుమార్. ఇంజినీరింగ్ చదివిన యువకుడిగా ఉద్యోగ జీవితంలో కొనసాగకుండా గ్రామ ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు దిశానిర్దేశం చేయాలనే లక్ష్యంతో సర్పంచ్‌గా ఎన్నికై తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన సతీష్‌కుమార్ జీడిమెట్లలోని మేఘా ఇంజినీరింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మెకానికల్ ఇంజినీర్‌గా పనిచేశారు. ఉద్యోగంలో మంచి ఆదాయం ఉన్నప్పటికీ ప్రజాసేవపై ఉన్న ఆసక్తితో 2025 సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేశారు. సుమారు 700 ఓట్లకు గాను 370 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆరేపల్లి తిరుపతి, చంద్రకళ దంపతుల మూడో సంతానమైన సతీష్‌కుమార్ చిన్ననాటి నుంచే చదువుతో పాటు సామాజిక అంశాలపై ఆసక్తి కనబరిచేవారని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

**గ్రామ మౌలిక వసతులే తొలి ప్రాధాన్యం**
బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించారు. ఈజీఎస్ నిధులతో రూ. 8 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. తాగునీటి సమస్యకు పరిష్కారంగా ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా రూ. 1.50 లక్షలతో రెండు మినీ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేద కుటుంబాలకు మొదటి విడతలో 10, రెండో విడతలో మరో 10 ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కొత్త విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేస్తున్నారు. గ్రామ అవసరాలను దృష్టిలో పెట్టుకుని వీవో భవనానికి రూ. 10 లక్షలు, అంగన్‌వాడీ భవనానికి రూ. 12 లక్షలు, గ్రామపంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణానికి మరో రూ. 20 లక్షల నిధులు మంజూరయ్యేలా చర్యలు చేపట్టినట్లు సతీష్‌కుమార్ వెల్లడించారు.

**పరిశుభ్రతపై ప్రత్యేక పర్యవేక్షణ**
అభివృద్ధి పనులతో పాటు గ్రామ పారిశుద్ధ్యంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. డ్రైడే‌ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం, శుక్రవారం పారిశుద్ధ్య పనులు, మురుగుకాలువల శుభ్రత చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా పారిశుద్ధ్య సమస్య తలెత్తితే వెంటనే స్పందించేలా పర్యవేక్షణ



కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

**మహిళలు, రైతులకు అదనపు ఆదాయ మార్గాలు**
గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు సమకూరేలా కృషి చేయడంతో పాటు రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సతీష్‌కుమార్ తెలిపారు. ఓపెన్ వెల్స్, ఫిషింగ్ ఫార్మ్స్, కోళ్ల షెడ్లు, పాడి పరిశ్రమ, డెయిరీ ఫార్మింగ్ వంటి ఉపాధి ఆధారిత కార్యక్రమాలకు ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు.

**ఆపదలో ఉన్నవారికి అండగా..**
సర్పంచ్ బాధ్యతలు చేపట్టకముందు నుంచే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు సతీష్‌కుమార్ తెలిపారు. 2018 నుంచి ఇప్పటివరకు క్యాన్సర్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 100 మందికి పైగా బాధితులకు తనకున్న పరిచయాల ద్వారా ప్రముఖ ఆసుపత్రుల్లో వైద్యులను సంప్రదించి చికిత్స, ఆపరేషన్లు చేయించేందుకు సహకరించినట్లు పేర్కొన్నారు. అవసరమైన వారికి సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసీ వంటి ఆర్థిక సహాయాలు అందేలా కృషి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతలో 150 మందికి పైగా ఐటీ, నాన్-ఐటీ, ఇతర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించేలా తన పరిచయాల ద్వారా సహకరించినట్లు చెప్పారు. వైద్య శిబిరాల నిర్వహణ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దేవాలయాల నిర్మాణాలకు విరాళాలు అందించడం వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యమయ్యానని తెలిపారు. భవిష్యత్‌లో గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాలపై మరింత మార్గదర్శకత్వం అందించడమే తన లక్ష్యమని సతీష్‌కుమార్ పేర్కొన్నారు.

**విద్యార్థి దశ నుంచే రాజకీయ, సామాజిక ప్రస్థానం**
సతీష్‌కుమార్ రాజకీయ, సామాజిక ప్రస్థానం విద్యార్థి దశ నుంచే ప్రారంభమైంది. 2016లో మేడ్చల్ జాగృతి కో-కన్వీనర్‌గా పనిచేశారు. 2018 డిసెంబర్ నుంచి 2023 వరకు నిర్మల్ జిల్లా బీజేపీ దళిత మోర్చా వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం 2023లో తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. రాష్ట్రస్థాయి నాయకులతో ఉన్న పరిచయాల ద్వారా పార్టీలో తనకంటూ గుర్తింపు పొందినట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.
ఉద్యోగ జీవితంలో మంచి వేతనం పొందే అవకాశం ఉన్నప్పటికీ సొంత గ్రామ ప్రజల కోసం సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టి అభివృద్ధి, సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న సతీష్‌కుమార్ తీరుపై గ్రామస్థులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యావంతులు, యువత గ్రామ పాలనలోకి వస్తే అభివృద్ధి పనులకు కొత్త ఆలోచనలు జోడించడంతో పాటు ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించే అవకాశం ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

# గణపతికి ఘనంగా గరికి పూజ

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 18:**
ఐ. పోలవరం మండలంలోని నిత్య కళ్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణం నిర్విఘ్నం, నిర్విరామంగా ఎటువంటి ఆర్థిక లోటు లేకుండా త్వరితగతిన పూర్తి అయ్యవాలని ఆకాంక్షిస్తూ గణపతి నవరాత్రులలో భాగంగా శుక్రవారం శ్రీ స్వామి వారి ఆలయం లో కొలువై ఉన్న గణపతికి గరికి పూజ కార్యక్రమం ఘనంగా జరిపారు. ఆలయ అర్చకులు, పురోహితులు, వేద



పండితులు ఈ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సుమారు 14 కోట్ల రూపాయల వ్యయం తో స్థానిక శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం జరుగుతోంది. చరిత్ర లో నిలిచిపోయేలా రాతి కట్టడం నిర్మాణం నిర్మిస్తున్నారు. పుష్కరాల సమయానికి పనులు పూర్తి చేయాలని సంకల్పం తో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. విఘ్నాలకు అధిపతైన గణపతి కి ప్రత్యేక పూజలు జరిపారు. గణపతి పూజ, మహాన్యాస పూర్వక అభిషేకం, గరికి పూజ, లక్ష్మీ గణపతి హోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గ్రామం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, అసిస్టెంట్ కమీషనర్ వి సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు ట్సవటపల్లి నాగేంద్ర రావు, గంగుల జయలక్ష్మి, విత్తనాల సత్యనారాయణ, గొల్లవిల్లి సునీత, పాటి సీతామహాలక్ష్మి అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుమారుడి అప్పు తండ్రి ప్రాణం మీదకు మైలార్‌గడ్డలో హత్య కేసు ఛేదించిన చిలకలగూడ పోలీసులు

**సికింద్రాబాద్ ట్రైన్ న్యూస్ సెప్టెంబర్ 18/09/2026**
కుమారుడి ఆర్థిక లావాదేవీల వివాదం ఓ తండ్రి ప్రాణాలను బలిగొన్న ఘటనలో చిలకలగూడ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. మైలార్‌గడ్డలో ఇమ్మడి శ్రీనివాస్‌పై జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి మహమ్మద్ నిజాముద్దీన్ అలియాస్ నిజాం (36)ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 459/2026, బీఎన్ఎస్ సెక్షన్ 103(1) కింద కేసు నమోదైంది. నిందితుడిని సెప్టెంబర్ 16న అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 15న శ్రీనివాస్ సాయంత్రం 6 నుంచి 6.30 గంటల మధ్య తన ఇంటి నుంచి యాక్టివా వాహనంపై సమీపంలోని వైన్‌షాప్‌కు వెళ్లాడు. రాత్రి 7.10 నుంచి 7.20 గంటల మధ్య మైలార్‌గడ్డ రోడ్డుపై ఆయనపై నిందితుడు కత్తితో దాడి చేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్‌ను తొలుత ఆర్టీసీ ఆసుపత్రికి, అనంతరం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు.

**కుమారుడితో ఆర్థిక లావాదేవీలు**
మృతుడి కుమారుడు సుమన్‌తో నిందితుడు నిజాముద్దీన్‌కు పరిచయం ఉండటంతో పాటు వ్యాపార లావాదేవీలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. షేర్



మార్కెట్ ట్రేడింగ్‌లో నష్టాలు రావడంతో సుమన్ భారీగా అప్పులు చేసి 2023 నవంబర్‌లో ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు వెల్లడించారు. తనకు రావాల్సిన డబ్బును తిరిగి చెల్లించాలని నిజాముద్దీన్ సుమన్‌ను డిమాండ్ చేయడంతో పాటు, డబ్బు వివాదానికి సంబంధించి సివిల్ కేసు కూడా దాఖలు చేసినట్లు పోలీసులు తెలిపారు.
ఈ నేపథ్యంలో సుమన్‌కు బదులుగా అతని తండ్రి శ్రీనివాస్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 15న మైలార్‌గడ్డ రోడ్డుపై శ్రీనివాస్‌పై కత్తితో దాడి చేసి నిందితుడు పరారైనట్లు తెలిపారు.

**కత్తి, రక్తపు మరకలున్న దుస్తులు స్వాధీనం**
నిందితుడు మహమ్మద్ నిజాముద్దీన్ అలియాస్ నిజాం (36), తండ్రి మహమ్మద్ కమాలుద్దీన్, భోలక్‌పూర్, ముషీరాబాద్‌కు చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. అతని వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన పదునైన వంకర కత్తి, రక్తపు మరకలున్న దుస్తులు, టీవీఎస్ ఎన్‌టార్క్ స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు.
కేసును వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన చిలకలగూడ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వి. రామకృష్ణ, ఎస్ఐ జె. రాకేష్, పోలీసు సిబ్బందిని చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి పర్యవేక్షణలో, అదనపు డీసీపీ సికింద్రాబాద్ జోన్ జె. నర్సయ్య నాయకత్వంలో అభినందించినట్లు డీసీపీ రక్షిత కృష్ణమూర్తి తెలిపారు.

**ఆర్థిక వివాదాలను చట్టబద్ధంగానే పరిష్కరించుకోవాలి**
అప్పులు, ఆర్థిక వివాదాలు లేదా నగదు లావాదేవీలకు సంబంధించిన సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్, న్యాయస్థానం లేదా సంబంధిత చట్టబద్ధ సంస్థలను ఆశ్రయించాలని పోలీసులు సూచించారు. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని, డబ్బు వసూలు కోసం బెదిరింపులు, దాడులు లేదా హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యక్తిగత కక్షలు, ఆర్థిక వివాదాలను హింసకు దారితీయకుండా చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి సూచించారు.

# ఫాస్ట్ ట్రాక్ లో 22-ఏ పరిష్కారంలి ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు 118 జీవో ప్రకారం 19నుంచి రెగ్యులరైజేషన్

**అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 18:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసన సభలో చేసిన ప్రకటనకు అనుగుణంగా 22-ఏ కు సంబంధించిన అన్ని అంశాలను ఫాస్ట్ ట్రాక్ లో పరిష్కరించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు శుక్రవారం నాడు శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఇందుకు సంబంధించి జీ.ఓ.ఆర్.టి నెం. 564 ను , జారీచేసినట్లు తెలిపారు. ఈ కమిటీకి చైర్మన్ గా సీసీఎల్‌ఏ డి.ఎస్. లోకేష్ కుమార్ వ్యవహరిస్తారు. లా సెక్రటరీ, పాపి రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులుగా ఆనాడు ఎల్ బి నగర్ నియోజకవర్గంలోని పలు కాలనీల్లో ఉన్న రెగ్యులరైజేషన్ సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు రంగారెడ్డి



జిల్లాలోని ఎల్.బి. నగర్ నియోజకవర్గంలో 118 జీ.ఓ. ప్రకారం 9,700 ప్లాట్ల రేగ్యులరైజేషన్ కు సంబంధించిన మెమోను శుక్రవారం నాడు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ జీ.ఓ. ప్రకారం ఆ ప్రాంతంలో రేపటి నుంచి రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియ. ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. దశాబ్దాల కాలంగా అక్కడ ప్లాట్లు తీసుకొని ఇండ్ల నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న ఇండ్ల యజమానులు 118 జీ.ఓ. ప్రకారం స్థానిక అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. సింగరేణి ప్రాంతంలో ఇండ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు సంబంధించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జీవో 76ను జారీ చేశారని ఆ జీవోను అనుసరించి శనివారం నాడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు.
అలాగే రెవెన్యూ రికార్డులలో 22ఎలో ఉండి హెచ్ఎండీఏ,
డీటీసీపీ, ,జిహెచ్ఎంసీ అనుమతులతో లేఅవుట్లు వేసిన ప్రాంతాలను 22ఎ నుంచి తొలగించే విషయంలో ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించిన 10-12 అంశాలపై నెలరోజుల వ్యవధిలోనే నిర్ణయం తీసుకొని 22ఎ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పిస్తామని సభలో మంత్రి ప్రకటించారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే గుర్తించి ముందస్తు చర్యలు రైతులు, తాగునీరు, పశుసంపద, విద్యుత్ రంగాలపై ప్రత్యేక దృష్టి

**-17 జిల్లాల్లో 20 నుంచి 46 శాతం వరకు తక్కువ వర్షపాతం**
**-ఎల్‌నినో పై స్వల్పకాలిక చర్చలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 18:**
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని ముందుగానే గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాలపై ముందస్తు ప్రణాళికతో పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం శాసనసభలో ఎల్‌నినోపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మంత్రి మాట్లాడారు.
ఎల్‌నినో గతంలో 1951, 1965, 1972, 1982, 1987, 2002, 2015 సంవత్సరాల్లో వచ్చినప్పటికీ ఈసారి మాత్రం చాలా క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల కొన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే గణనీయమైన లోటు నమోదవుతోందని తెలిపారు.
ఈ నెల 10వ తేదీ వరకు నమోదైన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరిలో 21 శాతం, హైదరాబాద్‌లో 22 శాతం, మెదక్‌లో 23 శాతం, వికారాబాద్‌లో 26 శాతం, మేడ్చల్-మల్కాజిగిరిలో 28 శాతం, జనగామలో 30 శాతం, ఆదిలాబాద్‌లో 31 శాతం, మహబూబ్‌నగర్‌లో 32 శాతం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండలో 33 శాతం, సూర్యాపేటలో 34 శాతం, వరంగల్, ఖమ్మంలో 37 శాతం, నారాయణపేటలో 38 శాతం, నాగర్‌కర్నూల్‌లో 39 శాతం, వనపర్తిలో 41 శాతం, హనుమకొండలో 42 శాతం, జోగులాంబ గద్వాలలో 46 శాతం వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని వివరించారు. కొన్ని మండలాల్లో ఒకేసారి క్లౌడ్ బరెస్ట్ జరిగినట్లు ఒక నెలలో పడాల్సిన వర్షం ఒక గంటలో కురిస్తే రికార్డులలో వర్షపాతం నమోదైనా వాస్తవానికి ఆనీరు ప్రజలకు ఉపయోగపడదని వివరించారు.

**ముఖ్యమంత్రి స్థాయిలో ముందస్తు సమీక్షలు**
ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఇప్పటికే ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించారని , తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు ఏ పంటలు సాగు చేయాలి, అందుబాటులో ఉన్న నీటిని ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో మండలాలు, ప్రధాన గ్రామాల వారీగా సమీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.
జూలై 17న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల రాబోయే పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. కేబినెట్ నిర్ణయాలకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు ఆయా జిల్లాల్లో ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నష్టనివారణ చర్యలు చేపట్టారని చెప్పారు.

**33 లక్షల పంప్‌సెట్లకు నిరంతర విద్యుత్**
వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకునేందుకు రైతులు బోర్లపై ఆధారపడుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 33 లక్షల పంప్‌సెట్లు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. దీంతో విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిందన్నారు.
సెప్టెంబర్ 9న రాష్ట్ర విద్యుత్ డిమాండ్ సుమారు 19,575 మెగావాట్లకు చేరిందని, ఇలాంటి పరిస్థితుల్లోనూ రైతులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడటానికి ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

**పశుసంపదపైనా ప్రత్యేక దృష్టి**
ఎల్‌నినో ప్రభావం కేవలం వ్యవసాయం, తాగునీటికే పరిమితం కాదని, పశుసంపదపైనా ప్రభావం చూపే అవకాశం ఉందని మంత్రి అన్నారు. పశువులకు మేత, నీటి లభ్యత విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని కేబినెట్‌లోనే పశుసంవర్ధక, వ్యవసాయ శాఖలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

**కేంద్రం నుంచి అన్ని రంగాల్లో సహకారం అవసరం**
ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని మంత్రి కోరారు. ఇప్పటికే రాష్ట్ర కేబినెట్ కేంద్ర సహకారం కోరుతూ తీర్మానం చేసిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారని తెలిపారు. తెలంగాణ ప్రజలను ఎల్‌నినో ప్రభావం నుంచి కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన వంతు బాధ్యతగా ముందస్తు చర్యలు తీసుకుంటోందని కేంద్ర ప్రభుత్వం కూడా పెద్దన్న పాత్ర పోషించి అన్ని రంగాల్లో రాష్ట్రానికి పూర్తి సహకారం అందించాలని మంత్రి పొంగులేటి కోరారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన సమయం ఇదేనని మంత్రి పేర్కొన్నారు.

# చిలకలగూడ పోలీసుల మానవత్వం వృద్ధుడికి చికిత్స అందించి ఆశ్రమానికి తరలింపు

**సికింద్రాబాద్ ట్రైన్ నైట్ న్యూస్‌సెప్టెంబర్:18/09/2026**
నిస్సహాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధుడి పట్ల చిలకలగూడ పోలీసులు స్పందించిన తీరు స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి మెట్రో స్టేషన్ సమీపంలో రోడ్డుపై దిక్కుతోచని స్థితిలో ఉన్న సదరు వృద్ధుడిని (60) గమనించిన చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ పూస శ్రీనివాస్ వెంటనే మానవతా దృక్పథంతో స్పందించారు. అతడికి అవసరమైన ప్రాథమిక వైద్య చికిత్సను అందజేసిన అనంతరం, యాప్రాల్ లోని 'సెకండ్ ఛాయిస్ ఫౌండేషన్' ప్రతినిధులను పిలిపించి వృద్ధుడిని సురక్షితంగా వారికి అప్పగించారు. వృద్ధుడికి ఆశ్రయం



కల్పించి ఆదరించిన ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌ల మంచి మనసును గుర్తించిన




స్థానిక ప్రజలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం ,సెప్టెంబర్,19, 2026

www.trinetnews.com



## లడ్డును దక్కించుకున్న పాటదారుడు. వినాయక లడ్డు రూ.11100లు.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా బొజ్జగణపయ్య నిమజ్జనాలతో పాటు వినాయక లడ్డులను వేలం నిర్వహించారు. మొగల్తూరు లాకు వద్ద గల వినాయకుడు ఆలయం వద్ద ఏర్పాటు చేసి చవితి వేడుకల్లో కొప్పాడి శ్రీనివాస్ కుమారులు నర్సింహం, రాజేష్లు అందించిన 18 కిలోల లడ్డును కుక్కలవారితోటకు 'చెందిన కుక్కల వాసు×తనయుడు హర్షవర్ధన్ రూ.11100కు హెచ్చుమొత్తంలో పాడి వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మామిడి శెట్టి సత్యనారాయణ మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:



రాయికల్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు పాపన్న గౌడ్‌కు నివాళు లర్పించారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర, ఆయన పోరాట స్ఫూర్తిని యువత తెలుసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పేర్కొన్నారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటు ద్వారా వారి ఆశయాలు, సేవలను భావితరాలకు పరిచయం చేసే అవకాశం కలుగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో రాయికల్ పట్టణ గౌడ సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జనార్దనపురం గ్రామంలో ఎలుకల నివారణ పై అవగాహన సదస్సు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:



నందివాడ జనార్దనపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎలుకల నివారణ పై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో భాను ప్రకాష్ మాట్లాడుతూ రైతులకు ఎలుకల వల్ల పంటలకు కలిగే నష్టాలు, నివారణ చర్యలు మరియు సమష్టిగా ఎలుకల నియంత్రణ చేపట్టాల్సిన అవసరంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

రైతులు సమష్టిగా ఎలుకల నివారణ చర్యలు చేపట్టి పంట నష్టాలను తగ్గించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏ డి ఏ కవిత, ఏవో భాను ప్రకాష్, వి ఏ ఏ భవాని మరియు రైతులు పాల్గొన్నారు

## వీఆర్ఏల న్యాయమైన కోర్కెలు తీర్చాలి




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

గుడ్లవల్లేరు:గ్రామ రెవిన్యూ సహాయకుల న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ సీపీఎం పార్టీ జిల్లా నాయకుడు ఆర్సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. గుడ్లవల్లేరులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మూడో రోజు శుక్రవారం సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు ఆయన మద్దతు ఇచ్చారు. గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు ఉడుముల రవికుమార్ మాట్లాడుతూ తమ గౌరవ వేతనాన్ని రూ.10,500నుంచి రూ.21వేలకు పెంచాలన్నారు. అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోలుగా జీఓ నెంబర్ 13, సీనియార్టీ ప్రకారం ఇంటర్ విద్యార్హతతో పదోన్నతులు కల్పించాలని కోరారు. వద్ధాప్యంలో ఉన్న వీఆర్ఏల స్థానే వారి వారసులకు ఆ పదవుల్లో స్థానం కల్పించాలన్నారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని కోరారు. నామినీగా పని చేస్తున్న వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు.

## అబ్దుల్లాపూర్‌లో మోక్ష కర్ర గణపతిని దర్శించుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పాటిల్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:



లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన మోక్ష కర్ర గణపతిని ప్రజా ట్రస్ట్ చైర్మన్ శ్రీ భోస్లే మోహన్‌రావు పాటిల్ గారు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అబ్దుల్లాపూర్ గ్రామం మరింత అభివృద్ధి చెందాలని గణపతి స్వామిని ప్రార్థించారు.

గ్రామస్తులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. గ్రామంలో గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐక్యంగా నిర్వహిస్తున్న తీరును ఆయన అభినందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భోజన్న, మాజీ సర్పంచ్లు రమణారెడ్డి, సత్యం, కనకాపుర్ మా జి సర్పంచ్ ముత్యం గార్లతో పాటు గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## పేదల ఆత్మ బంధువు మెయిల్ క్రిష్ణారెడ్డి


ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:




గుడ్లవల్లేరు:మండలంలోని పేద కు బిటుంబాల ఆర్థిక స్వావలంబనకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సేవలతో ఆర్థిక చేయూతను అందించి...వారి వారి రంగాల్లో ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు వారికి ఆత్మ బంధువుగా నిలుస్తున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థికసాయంతో మండలంలోని వడ్లమన్నాడుకు చెందిన పండే సుబ్బరాజుకు రూ.45వేలతో జీవనోపాధిగా కూల్ డ్రింక్ షాపు, నెట్ సెంటర్ యూనిట్‌ను ఏపీఎంఏఎస్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు, టీడీపీ గ్రామాధ్యక్షుడు పామర్తి సత్తిబాబు, మహిళా పోలీస్ రాజ్యలక్ష్మి, బంగారు మిత్ర పుల్లేటి సాయి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. మెయిల్ సంస్థ అందిస్తున్న జీవనోపాధి సహకారంతో అర్హులైన కుటుంబాలు స్వయం ఉపాధి ద్వారా ఆదాయాన్ని పెంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కలుగుతోందని కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు తెలిపారు. పేద కుటుంబాలకు మెయిల్ క్రిష్ణారెడ్డి ఈ సేవలను అందించి ఆయా కుటుంబాలకు కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

## సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:





కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, జీవితంలో కనీసం ఒక్కసారైనా సామాజిక బాధ్యతతో రక్తదానం చేయాలని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ పిలుపునిచ్చారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని, ఇది మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు.

కృష్ణా జిల్లా గన్నవరం మండలం అల్లాపురం గ్రామానికి చెందిన డి. నాగేశ్వరరావు చిన్న అవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో సంకాబత్తుల వెంకట్ శుక్రవారం 30వ సారి రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ, 2000 సంవత్సరము లో డిగ్రీ చదువుతున్న సమయంలో మొదటిసారి రక్తదానం చేసి, అప్పటి గవర్నర్ రంగరాజన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నట్లు గుర్తుచేశారు. ఇప్పటివరకు 30 సార్లు రక్తదానం చేసి 30 కుటుంబాలలో ఆనందాన్ని చూశానని తెలిపారు.

అత్యవసర సమయాల్లో రక్తం అందక ఇబ్బంది పడేవారికి రక్తదాతలు అండగా నిలవాలని కోరారు. అలాగే గన్నవరం మండలం దావాజిగూడెంలోని స్పందన మానసిక వికాస కేంద్రంలో నిరంతరం ఉచిత సేవలు అందిస్తూ దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు వివరించారు. 30వ సారి రక్తదానం చేసిన వెంకట్‌కు పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజి బ్లడ్ బ్యాంక్ కోఆర్డినేటర్ ఇందిర బృందం ప్రశంసా పత్రం అందజేశారు.

## పోషకాహార విలువలపై అవగాహన కలిగి ఉండాలి-ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:



గుడివాడ పట్టణంలో ని స్థానిక 13వ వార్డు అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం పోషకాహార మాసోత్సవా లు జరిగినాయి. ఇందులో భాగంగా సూపర్వైజర్ భవాని మాట్లాడుతూగర్భవతులు బాలింతలు చిన్నారులు ఆరోగ్య పరిరక్షణలో బాగంగా పోషకాహారాన్ని ఏ విధంగా తీసుకోవాలి, సమతుల్య ఆహారం అంటే మన శరీరానికి కావలసినవిటమిన్స్,ఖనిజాలు,మాంసకృత్తులు(ప్రోటీన్లు) ఫైబర్ సరైన మోతాదులో అందించే ఆహారమే సమతుల్య ఆహారం అన్నారు. పూర్తిగా చెప్పాలంటే మన భోజనం ప్లేట్ లో సగ భాగం కూరగాయలు, పండ్లు తో,పావు భాగం తృణ ధాన్యాలతో మిగిలిన పావు భాగం ప్రోటీన్ లు ఉన్న ఆహారంతో నిండి ఉండటమే సమతుల్య ఆహారం అన్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకి ప్రతి రోజూ వేడిగా వండిన అన్నం పప్పు సాంబార్ కూరగాయలతో కూడిన భోజనం ఉదయం ఉడికించిన కోడి గుడ్డు పాలు పిల్లలకి అందిస్తారు. గర్భవతులు బాలింతలకి 6-3 ఇయర్స్ పిల్లలకి అందించే పోషకాహారం వలన పోషకాహార లోపం తగ్గుతుంది పిల్లల వయస్సు కి తగిన ఎత్తు బరువు పెరగడంతో మెదడు చురుకుగా పని చేస్తుంది వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది అని తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ టీచర్ ప్రమీల అంగన్వాడి కార్యకర్త పి. కుమారి , గర్భిణీ బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## కొడాలి నాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి భారీ చేరికలు.

- వైఎస్సార్‌సీపీలో చేరిన వ్యాపారవేత్త బొప్పన రామచంద్రరావు ( రాము ).
- రాముతో పాటు పార్టీలో చేరిన గుడ్లవల్లేరు మండలం పెంజంద్ర గ్రామ యువత.
- పుట్టినరోజు నాడు పార్టీలో చేరిన రాము శు భాకాంక్షలు తెలిపిన కొడాలి నాని.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

గుడ్లవల్లేరు మాజీ మంత్రి కొడాలి నాని సమక్షంలో ప్రముఖ వ్యాపారవేత్త బొప్పన రామచంద్రరావు వైయస్సార్సీపిలో చేరారు.

ఆయనతో పాటు గుడ్లవల్లేరు మండలం పెంజంద్ర గ్రామానికి చెందిన పలువురు యువకులు పెద్దఎత్తున పార్టీ లో చేరారు. పుట్టినరోజు నాడు పార్టీలో చేరిన బొప్పన రామచంద్రరావుకు మాజీ మంత్రి కొడాలి నాని ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలుతెలిపి,పార్టీలోకిసాదరంగాఆహ్వానించారు.

ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను మరియు అనేక వర్గాలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వంలా కాకుండా, కేవలం కొన్ని వర్గాల ప్రయోజనాలకే మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు.

ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నించినా, నిలదీసినా వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. పార్టీలో యాక్టివ్‌గా ఉండే వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీసుల బలం, అధికార బలంతో గెలవాలని అధికార పక్షం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. బీజేపీ ఆశీస్సులతోనే తెలుగుదేశం, జనసేన పార్టీలు మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నాయని కొడాలి నాని విమర్శించారు

అనంతరం బొప్పన రామచంద్రరావు (రాము) మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు 'వెన్నుపోటు' పార్టీ చేస్తున్న మోసాలు, అరాచకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకే తాను వైఎస్సార్‌సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్నాలు తదితర సంక్షేమ పథకాలు ఎలాంటి వివక్ష లేకుండా నేరుగా అందాయని గుర్తుచేశారు. కానీ, నేడు అధికారంలో ఉన్న 'వెన్నుపోటు' పార్టీ మాత్రం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు.

ప్రజల సంక్షేమం కోసం కాకుండా, కేవలం తమ సొంత నాయకుల స్వార్థ సంక్షేమం కోసమే పథకాలను మారుస్తూ, రాష్ట్ర ప్రజలను నిత్యం మోసం చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన అభివృద్ధిని, నేటి కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరిస్తామని రాము తేల్చిచెప్పారు.

ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండలం పార్టీ అధ్యక్షుడు శాయన రవి, పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, యువజన విభాగం అధ్యక్షుడు గుదే రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, నందివాడ ఎంపీపీ ఆదాము, కందుల నాగరాజు, కొంకితల ఆంజనేయ ప్రసాద్, కలపాల కిరణ్, కాకొళ్ళ ప్రసాద్, గంట శ్రీను, సింహాద్రి రాంబాబు, చింత నాని, తోట సాయి, జ్యోతుల మణికంఠ, గణేష్, తుళ్ళిమిల్లి ఏషయ్య, ఖాదర్ బెగ్, జీఎస్టీ భాష, కాజా, రమేజా, కళావతి, మిరియాల బాబు రాజేంద్ర ప్రసాద్, పడమట సుజాత, కూరాడ పార్టీ అధ్యక్షుడు శాయన దుర్గాప్రసాద్, కుందేటి ఫణి, కుంచపర్తి సాయి,యార్లగడ్డ మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ పాగోలు రాఘవులు, ఎస్టీ విభాగం అధ్యక్షుడు ధారావత్ వెంకటేశ్వర రావు, కొడాలి శివ, పిన్నమనేని రాఘవేంద్రరావు, లింగవరపు నవీన్,లింగం జాన్ బెన్నీ , మామిడికొళ్ళ పార్టీ అధ్యక్షుడు చావా కిషోర్, గాదెపూడి అప్పినీడి నాంచారయ్య, బొడ్డు ఎసుపాదం, కమ్మిలి నాంచారయ్య, పడమట నాంచారయ్య, మద్దాల గణేష్, కొడాలి సుధాకర్, కొడాలి రవితేజ, పామర్తి రామ్మోహన్, మంటాడ చలమయ్య, ఇక్బాల్, కాశీ , సన్నీ , ఈడే వెంకట ప్రసాద్, ఈడే శ్రీనివాసరావు, అశోక్,భాషా, కాటూరి వినోదరావు, వీరాబతిన రవి,నత్తా నరేష్, పొట్ల ప్రవీణ్ గారు, షారూక్ ఖాన్, నసరత్ ఖాన్ గారు, ఖలీల్, భార్గవ్, గుమ్మడి నాగరాజు, సయ్యద్, రెమల్లీ డేవిడ్ స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని పార్టీలోకి కొత్తగా చేరిన బొప్పన రామచంద్రరావుకు మరియు కార్యకర్తలకు ఘనంగా సాదర స్వాగతం పలికారు.

## అరిపిరాలలో ఘనంగా పోషణ మహోత్సవాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:



నందివాడ మండలంలోని అరిపిరాల గ్రామం నందు పోషణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ అధ్యక్షత వహిస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేయుచున్న పౌష్టికాహారంగురించి లబ్ధిదారులకు తెలియజేశారు అంగన్వాడీ కేంద్రాలలో మధ్యాహ్నం అందించబడుతున్న భోజనం యొక్క నాణ్యతను మరియు వారాంతపు మెనూ గురించి వివరించారు పిల్లలు మరియు గర్భిణీ బాలింతల ఆరోగ్యకరమైన పోషణ ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని కావున ప్రతి ఒక్క హక్కుదారుడు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కేకే కాంతాబాయి హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం ,సెప్టెంబర్,19, 2026

www.trinetnews.com

## ప్రజా సమస్యలపై లక్కిరెడ్డిపల్లి తహాసిల్దారు ని కలిసిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18

లక్కిరెడ్డిపల్లి మండలంలోని భూములు రీసర్వే చేసిన తర్వాత రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తహాసిల్దారు క్రాంతి కుమార్ ని కలసి వివరించిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా భూ సమస్యలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తహాసిల్దారు క్రాంతి కుమార్ ని కోరిన మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తేనేటి విందులో పాల్గొన్న మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18

బి ఎర్రగుడి గ్రామం పుటకాలవాండ్ల పల్లికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త పోగుల చిన్నయ్య నూతనంగా నిర్మించిన నివాసానికి యనమల మదన్మోహన్ ,తేనేటి విందు లో పాల్గొనడం జరిగింది విందు కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



## శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18

బి ఎర్రగుడి గ్రామం పుటకాల వాండ్లపల్లి కాలనీ వాస్తవ్యుల ఆహ్వానం మేరకు.. కాలనీ నందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ కరువు ప్రాంతమైన లక్కిరెడ్డిపల్లి మండలంలో వర్షాలు బాగా కురిసి, రైతులు సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందిలి ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ అంబ్బా బతుని రెడ్డెయ్య, మండల తెలుగుదేశం క్లస్టర్ సుంకరపు జయరాం సర్పంచ్ లక్ష్మీనారాయణ, కావలి ఆంజనేయులు, వట్టికాళ్ల వెంకటరమణ,జానకిడు ఆంజనేయులు, రాజు, రమణ తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## శివ సాయి హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదన్మోహన్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18

కోనంపేట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తమ్మిశెట్టి మల్లికార్జున ఆహ్వానం మేరకు శివ సాయి హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

రిబ్బన్ కట్ చేసి, శివ సాయి హోటల్ ను ప్రారంభించి, మల్లికార్జున కి హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి హోటల్ బాగా జరిగి ఆర్థికంగా స్థిరపడాలని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో జడ్పిటిసి అంబా బతిన్‌రెడ్డయ్య,సుంకారపుజయరాందేవనాథరెడ్డి,లక్ష్మీనారాయణ, కావలి ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం అందించిన సబ్సిడీ ఉలవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి మదన్ మోహన్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18

లక్కిరెడ్డిపల్లి టౌన్ మరియు దీన్నెపాడు గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన సబ్సిడీ ఉలవలను అర్హులైన రైతులందరికీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మదన్మోహన్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందిలి

యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ... ప్రభుత్వం అందించే తక్కువ ధర కలిగిన నాణ్యమైన సబ్సిడీ ఉలవలు ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంటాయి. కావున అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ షఫీ నాయక్, సుంకరపు జయరాం, మల్లి, కావలి ఆంజనేయులు, ఏ ఎస్ బాలసుబ్రమణ్యశీ,లక్కిరెడ్డిపల్లి టౌన్ మరియు దిన్నెపాడు గ్రామం,టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు



## వైభవంగా గణేష్ విగ్రహ నిమజ్జనం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18

విజయపురిసౌత్: స్థానిక లాంచీ స్టేషన్ లో టూరిజం ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది.

ముందుగా వినాయక విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మద్యాహ్నం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వినాయకుడి విగ్రహాన్ని గ్రామపురవీధుల్లో ఊరేగింపు జరిపారు.అనంతరం సాగర్ కృష్ణా జలాశయం లో గణేష్ విగ్రహాన్ని



నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఉద్యోగులు దత్తు,పులుసు వీరారెడ్డి శ్రీను,బాలాజీ,ఫణి,వెంకటేశ్వర్లు,వెంకటలక్ష్మీ,



నాగమణి,శోభారాణి, మల్లికార్జున,చంద్రమ్మ, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సౌలర్ ను నిర్మించుకోండి విద్యుత్తును ఆదా చేయండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ లివింగ్ స్టోన్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18

మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి 76 వ జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజు మండల సభా భవనంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ లివింగ్ స్టోన్ మాట్లాడుతూ

పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన గ్రావీ ౯ాబతీఋ +ష్ఘుతీ వీబట్ దీఅయిశ్రీఅ<sup></sup>ొశీయిఋ) అనేది ఇళ్లపైకప్పులపై (=శీశీట్‌శీజూ ౯ాశీశ్రీఘతీ) సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అద్భుతమైన పథకం.ముఖ్య ఉద్దేశ్యంనెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం.విద్యుత్ బిల్లుల భారం తగ్గించి, గ్రీన్ ఎనర్జీని (హరిత శక్తి) ప్రోత్సహించడం అని అని తెలియజేశారు. తర్వాత సబ్సిడీ వివరాలు బ్యాంక్ అధికారులు క్రింద విధంగా తెలియజేశారు.

సబ్సిడీ వివరాలు :-సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుండి గరిష్టంగా రూ. 78,000 వరకు సబ్సిడీ లభిస్తుంది.

1 కిలోవాట్ యూనిట్‌కు రూ. 30,000, 2 కిలోవాట్లకు రూ. 60,000 మరియు 3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి రూ.





78,000 చొప్పున సబ్సిడీ నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది.అంతేకాకుండా, సుమారు 7% వడ్డీతో కొల్లాటరల్-ఫ్రీ (హామీ లేని) బ్యాంక్ రుణాలు కూడా అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు చేసుకునే విధానంఅధికారిక వెబ్‌సైట్ ౖావీ ౯ాబతీఋ +ష్ఘుతీ ౖాశీతీఖశ్రీ ను సందర్శించండి.కన్స్యూమర్ పేజీలోకి వెళ్లి మీ రాష్ట్రం, డిస్కం (ణ×ూజూవీ), కన్స్యూమర్ నంబర్, మొబైల్ నంబర్ వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోండి.లాగిన్ అయి సోలార్ రూఫ్‌టాప్ కోసం దరఖాస్తు చేయండి.డిస్కం నుండి ఫీజుబులిటీ (ఖీవఱంఱపఎఅశ్రీఙఎ) అప్రూవల్ వచ్చిన తర్వాత, రిజిస్టర్డ్ వెండర్ ద్వారా ప్లాంట్ ఇన్‌స్టాల్ చేయించుకోవాలి.ఇన్‌స్టాలేషన్ పూర్తయ్యాక నెట్ మీటర్ పెట్టి, పోర్టల్ ద్వారా కమిషనింగ్ సర్టిఫికేట్ పొందాలి.రిపోర్ట్ అందిన తర్వాత మీ బ్యాంక్ వివరాలు సమర్పిస్తే సబ్సిడీ అమౌంట్ మీ ఖాతాలో జమ అవుతుంది అనే బ్యాంకు అధికారులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ లివింగ్ స్టోన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాదమునిస్వామి, లక్కిరెడ్డిపల్లి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరినాథ్, రామాపురం అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు మెయిన్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్ కుర్నూతుల స్టేట్ బ్యాంక్ మేనేజర్ గోవర్ధన్, ఆంధ్ర ప్రదేశ్ బ్యాంక్ మేనేజర్ తేజస్వినీ , బిజెపి మండల అధ్యక్షుడు రాజు, కృష్ణా, పృధ్వీ, యనమల విశ్వనాధ్, తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పక్కిరయ్య విద్యుత్ సిబ్బంది, సోలార్ వెండార్స్ మరియు సోలార్ వినియగదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై కల్పిత నాయకుడు అనే పుస్తకాన్ని రాసిన హమారా ప్రసాద్ ను బహిరంగంగా ఉరి తీయాలి---ప్రజా సంఘాల డిమాండ్.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18

ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాల కంటే పెద్ద రాజ్యాంగాన్ని ఇచ్చి దళిత బహుజనుల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాల అయినప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ మీద భారత రాజ్యాంగం మీద ఈ విధంగా తప్పుడు రాతలు రాయటం హమారా ప్రసాద్ పై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే భారత రాజ్యాంగంలో ఎన్నో చట్టాలు తీసుకొచ్చి పరిపాలన విధానాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన





రాజ్యాంగం ద్వారా పరిపాలన విధానం నడుస్తుంది. ఈ కార్యక్రమంలో దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు గురజాల అప్పారావు, సీనియర్ దళిత నాయకుడు కడియం అన్నారావు, మాల మహానాడు మాచర్ల పట్టణ అధ్యక్షులు బొమ్మల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## 60 ఏళ్ల కలకు శాశ్వత పరిష్కారం సర్వేపల్లి కాలువకట్ట వాసులకు పట్టాల పంపిణీకి లైన్ క్లియర్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18

నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని సర్వేపల్లి కాలువకట్ట వాసుల 60 ఏళ్ల కల సాకారం కాబోతోందని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 1215 కుటుంబాలకు శాశ్వత పట్టాలు అందించే ప్రక్రియకు మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ లైన్ క్లియర్ చేశారని వెల్లడించారు. శుక్రవారం నెల్లూరులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సర్వేపల్లి కాలువకట్ట వాసులకు శాశ్వత పట్టాలు ఇప్పించేందుకు మంత్రి నారాయణ అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేస్తూ నిరంతరం కృషి చేశారని రూప్‌కుమార్ తెలిపారు. అధికారుల సూచనల మేరకు దేశంలో తొలిసారిగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నర్మదా నది పరీవాహక ప్రాంత వాసులకు పట్టాలు ఇచ్చిన విధానాన్ని పరిశీలించి, అదే తరహాలో నెల్లూరు కాలువకట్ట వాసులకు కూడా న్యాయం జరిగేలా మంత్రి ప్రయత్నించారని చెప్పారు.

మంత్రి నారాయణ చొరవతో ఈ నెల 3న రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పొందిందని, దీంతో 1215 కుటుంబాలకు శాశ్వత పట్టాల పంపిణీకి మార్గం సుగమమైందన్నారు.

ఈ నెల 20 వ తేదీ ఆదివారం ఉదయం 11.30



గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో పట్టాలను పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి పరమేశ్వరి కళ్యాణమండపంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు.

**భగత్‌సింగ్ కాలనీలోనూ 1400 కుటుంబాలకు పట్టాలు**

పేదల సమస్యలను పరిష్కరించడంలో మంత్రి నారాయణ ముందుంటున్నారని రూప్‌కుమార్ అన్నారు. గతేడాది భగత్‌సింగ్ కాలనీలో 1400 కుటుంబాలకు శాశ్వత పట్టాలు ఇప్పించిన విషయాన్ని గుర్తుచేశారు. పేదలకు అండగా నిలవాలన్న సంకల్పంతో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను మంత్రి నారాయణ చొరవతో పరిష్కరిస్తున్నారని చెప్పారు.

**అసత్య ఆరోపణలతో ఉనికిని కాపాడుకునే ప్రయత్నం**

పేదల పక్షపాతిగా పనిచేస్తున్న మంత్రి నారాయణపై వైఎస్సార్‌సీపీ నేతలు సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారని రూప్‌కుమార్ విమర్శించారు. రోజుకో అబద్ధం చెప్పి తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతల దుర్మార్గాన్ని ప్రజలు గమనిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతోనే సమాధానం చెబుతారని పేర్కొన్నారు.

విలేకరుల సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, టీడీపీ నేతలు బాలాజీ, తిరుమలనాయుడు, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కృతిక శుక్లా ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా మెప్మా పీడీ



త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 18:

పల్నాడు జిల్లా మెప్మా పీడీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ను కలెక్టర్ కార్యాలయంలోని ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు.

## పేద కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 5.09 లక్షల ఆర్థిక సహాయం



త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 18:

దుర్గి మండలంలోని ఓబులేశునిపల్లె గ్రామానికి చెందిన మన్నెం రామయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం స్పందించి ?5,09,000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. మంజూరైన సీఎంఆర్ఎఫ్ సహాయాన్ని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గ్రామ అధ్యక్షులు ఉన్నం మహేష్ చౌదరి మన్నెం రామయ్య కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. కష్టకాలంలో అండగా నిలవడం.. బాధిత కుటుంబానికి భరోసా ఇవ్వడం.. ఇదే ప్రజా సేవకు నిజమైన అర్థం అంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎద్దుల శ్రీను కుటుంబానికి ఆర్థిక సహాయం

త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 18:



మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని 8వ వార్డులో నివాసం ఉంటున్న ఎద్దుల శ్రీను అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు యెనముల కేశవరెడ్డి 10,000 రూపాయలు మరియు మద్దిగపు శ్రీనివాస్ రెడ్డి (బుల్లి రెడ్డి ) 10000 మట్టి ఖర్చుల నిమిత్తం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగం హనుమంతరావు పాల్గొని ఆర్థిక సహాయంను అందజేశారు.

## పోషకాహార మాసోత్సవాల్లో తల్లులకు అవగాహన తక్కువ ఖర్చుతో అధిక పోషకాహారం తీసుకోవాలి



త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 18:

అర్ధవీడు మండలంలోని అర్ధవీడు గ్రామం ఎస్సీ సెంటర్‌లోని అంగన్వాడీ కేంద్రం కోడ్ నంబర్ 138లో పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ రమీజాబీతో పాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సూపర్వైజర్ రమీజాబీ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో లభించే ఆహార పదార్థాలతో అధిక పోషకాహారం పొందే విధంగా తల్లులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార వస్తువులను ప్రతి తల్లి సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని, పిల్లలకు సమతుల్య ఆహారం అందించడంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే నవచైతన్యం కార్యక్రమం గురించి తల్లులకు అవగాహన కల్పించారు.

పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూపర్వైజర్ రమీజాబీ సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

## కల్పనాయన చెరువు గ్రామంలో ఆకస్మిక తనిఖీ జిల్లా మలేరియా అధికారిరామచంద్రారెడ్డి




త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 18:

రామాపురం. ఫి ఎహ్ .సి లోని ను తనిఖీ చేసి కల్పనాయి చెరువు నందుమలేరియా, డెంగ్యూ నివారణపై ప్రజలకు కలిగించారు ఫ్రైడే డ్ర డే కార్యక్రమంలో భాగంగా రామాపురం ౦ాఎజ పరిధిలోని గ్రామంలోకల్పనాయన చెరువు రామాపురం అన్నమయ్య జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కల్పనాయన చెరువు, ప్రాంతాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.

అనంతరం గ్రామ ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణ మరియు దోమల నియంత్రణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి తొట్టెలు, డ్రమ్ములు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలను పరిశీలించి “డ్రై డే” పాటించడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చని, ప్రజలందరూ ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించాలని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ జయరామయ్య, డా. వినోద్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.రేఖానాయక్, హెల్త్ సూపర్‌వైజర్ ఉమా ఆరోగ్య కార్యకర్తలు క్రిస్టొఫర్, ఎన్ కవిత జయ ఎల్. హెచ్. పి. జయశ్రీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డేను తప్పనిసరిగా పాటించాలని ఆరోగ్య శాఖ అధికారులు కోరారు.

## రాక్షస పాలనలో టిడ్కో ఇళ్ళు సర్వనాశనం..! మెటిరియల్ దొంగలపై చర్యలు తప్పవు..!

-అర్హులందరికీ పక్కా గృహాలు నిర్మించడమే లక్ష్యం..!
-మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి



త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 18:

వైసీపీ రాక్షస పాలనలో టిడ్కో ఇళ్లను సర్వనాశనం చేసి.., వేడుక చూశారని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మండిపడ్డారు.

శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు హౌసింగ్ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని, లబ్దిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., పేద ప్రజలకు పక్కా గృహాలను నిర్మించాలని టీడీపీ ప్రభుత్వంలో ఆనాడు మాచర్ల పట్టణంలో టిడ్కో గృహాలను నిర్మిస్తే.., వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పాడుపెట్టిందని ధ్వజమెత్తారు. మరోవైపు వైసీపీ నాయకులు దొంగలుగా మారి.., టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు సిద్దంగా ఉంచిన ఇసుక, కంకర, సిమెంట్, ఇనుము దొంగలించి, ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన అందరికీ ఇళ్లు అందజేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. అనంతరం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదుల అర్జీలను స్వీకరించి, తక్షణమే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనారోగ్యంతో బాధపడుతూ.. వైద్య సాయం కోసం వివరాలను నమోదు చేసుకున్న అర్హులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, సీఐ వేణుబాబు, హౌసింగ్ డీఈ బాలజీ నాయక్, ఏఈ మరియదాసు, కూటమి పార్టీల నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, కంభంపాటి అనిల్ కుమార్, బృంగా రమణారావు, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, వజ్రం నాయక్, గుత్తి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జన్మదిన పురస్కరించుకొనిరుద్రరాజు ఆధ్వర్యంలో ఆశీర్వాద దీపం

త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 18:







ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ‘ఆశీర్వాద దీపం’ కార్యక్రమాన్ని గురువారం రాత్రి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం వద్ద బిజెపి ఒంటిమిట్ట మండల అధ్యక్షులు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు ఆధ్వర్యంలో కూటమి నేతలతో కలిసి నిర్వహించారు. పార్టీలకు అతీతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని 1001 దీపాలను వెలిగించారు. ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొనగా ‘జై శ్రీరామ్’ నినాదాలతో కార్యక్రమం కొనసాగింది.

కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయం వద్ద కూటమి పార్టీ నేతలతో కలిసి 1001 దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మోదీ దీర్ఘకాలిక ప్రజా జీవితాన్ని ప్రస్తావించారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాలు, సాంకేతిక రంగం, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రాధాన్యత వంటి అంశాలపై ఆయన పాలనలో చేపట్టిన చర్యలను వారు ప్రస్తావించారు. ప్రధాని మోదీ ప్రజా జీవితంలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న నాయకుడిగా ఆయనను పలువురు కొనియాడారు. ప్రజాసేవలో ఆయన కొనసాగుతున్న ప్రయాణానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆశీర్వాద దీపాలు వెలిగించడం కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమంలో కడప జిల్లా బీజేపీ జిల్లా ఇన్‌చార్జి చిట్టిబాబు, బీఎల్ఏ-1 నరేంద్ర రాజు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు హిమగిరినాథ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ, ఒంటిమిట్ట మండల బీజేపీ అధ్యక్షుడు రుద్రరాజు భానుప్రకాష్ రాజు, ఒంటిమిట్ట మండల టీడీపీ అధ్యక్షుడు గజ్జల నర్సింహారెడ్డి పాల్గొన్నారు. చెరువు సంఘం చైర్మన్ పాటూరు గంగిరెడ్డి, గురుజీ వర్మ, బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు పవన్ కుమార్, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు శివరాజు, టీడీపీ నేత బొబ్బిలి రాయుడు, రఘురామిరెడ్డి ప్రభాకర్ రాజు, శ్రీకాంత్ వర్మ, జగదీష్, నక్కల శ్రీనివాసులు, చరణ్ తదితరులు హాజరయ్యారు. రాచపల్లి గ్రామ ప్రజలతో పాటు ఒంటిమిట్ట మండల పరిధిలోని మోదీ అభిమానులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 1001 దీపాలతో ఆలయ ప్రాంగణం వెలుగులతో నిండగా, నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజాసేవలో మోదీ ప్రయాణం కొనసాగాలని ఆకాంక్షించారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సూపర్వైజర్ హుస్సేనమ్మ

త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 18:




లక్కిరెడ్డిపల్లి మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలో బురుజు పల్లి అంగన్వాడి కేంద్రం నందు సూపర్వైజర్ హుస్సేన్ అమ్మ ఆధ్వర్యంలో రాష్ట్రీయ తొమ్మిదవ మాసయో కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఐసిడిఎస్ సూపర్వైజర్ హుస్సేన్ అమ్మ మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని తెలియజేశారు పాలు గుడ్లు, ఆకుకూరలు కూరగాయలు, పండ్లు పప్పు దినుసులు, తీసుకోవడం వలన సంపూర్ణ పౌష్టికాహారం లభిస్తుందని ఆమె గర్భవతులకు బాధితులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ చాన్దానెమ్మ గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## భీమవరం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం రూ 4 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు , కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 18:







భీమవరం 4, 5వ వార్డుల్లో రూ 4 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ శుక్రవారం శంకుస్థాపన చేశారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలోని 4, 5వ వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, త్రాగునీరు లాంటి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనకు సుమారు రూ 4 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ ఎంపీ నిధులతోపాటు ప్రభుత్వ సాధారణ నిధులను సద్వినియోగం చేస్తూ భీమవరం నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎమ్మెల్యే రామాంజనేయులుతో కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే 4, 5వ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు, త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రత్యేక మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## కారంపూడి లో జరిగిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం

త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 18:



:కారంపూడి పట్టణంలోని టూ టౌన్ సెంటర్ నందు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద మూడవ రోజు డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ హారతిచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కటికల అనిల్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు డాన్స్ బేబీ డాన్స్ బృందం పాల్గొన్నారు.

## నిరుపేదకు ఎమ్మెల్యే అండ.. సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అండగా నిలిచారు.మండలంలోని పంగిడిగూడెం గ్రామానికి చెందిన నాగన్న బోయిన గంగాధర్ రావు అనారోగ్యంతో ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భారంగా మారాయి. విషయం స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే దృష్టికి వెళ్లింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,01,460 విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. దీంతో గంగాధర్ రావుకు మెరుగైన వైద్యం అందేందుకు అవకాశం కలిగింది.ఆపదలో అండగా నిలిచి తక్షణ సాయం అందించిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆపన్నహస్తం లా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుంది : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:





అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల వ్యవసాయ మార్కెట్ నందు అర్హులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అర్హులైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏకదంతా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం





**కూరగాయల అలంకరణలో విఘ్నేశ్వరుడు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

ద్వారకాతిరుమల గ్రామంలో గణేష్ నవరాత్రి వేడుకలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద గల శ్రీ విగ్నేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఏకదంతా కమిటీ ఆధ్వర్యంలో, గ్రామ ప్రజల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ పవిత్ర సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ముఖ్యంగా విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని వివిధ రకాల కూరగాయలతో ఎంతో ఆకర్షణీయంగా అలంకరించారు.

ఈ ప్రత్యేక అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఏకదంతా కమిటీ సభ్యులు మరియు గ్రామస్థుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పలు వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే నాయకర్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ, పారదర్శకమైన పాలన అందించాలనే దృఢ సంకల్పంతో సాగుతున్న "ఇంటింటికి మీ నాయకర్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నరసాపురం పట్టణం 10,11వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పర్యటన చేపట్టారు. ప్రజల ముంగిటకే నేరుగా వెళ్లి వారి జీవన పరిస్థితులను, వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. పాలనలో అలసత్వానికి తావులేకుండా సామాన్యుడి కష్టాన్ని విని, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.

## పేద కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 43000 ఆర్థిక సహాయం..!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:



మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి కి చెందిన సాగినబోయిన రంగమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆమె కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం స్పందించి 43,000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.

ఆ సహాయాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు పేరును నమోదు చేసుకోవాలి :- డిండి ఎస్ఐ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలో ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ జాబ్ కొరకు ఎవరైతే ఆన్లైన్ అప్లికేషన్ చేసుకున్నారో వారికి నల్లగొండ పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ శిబిరను ఏర్పాటు చేశారని డిండి ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.ఈ అవకాశాన్ని అభ్యర్థులందరూ సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఉచిత శిక్షణ కొరకై మండలంలోని అభ్యర్థులందరూ డిండి పోలీస్ స్టేషన్ నందు 19/09/ 2026 ఉదయం 9 గంటలకు హాజరై తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు.పేరు నమోదు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఎంపిక కొరకై జిల్లా కేంద్రంలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు భోజన వసతి,అకామిడేషన్ తోపాటు స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.

## అభివృద్ధిపథంలో కూటమి ప్రభుత్వం ముఖ్య అధితి గా ఎమ్మెల్యే. పాశిం.సునీల్ కుమార్.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:



దేశానికి రదసారధి దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అని ఎమ్మెల్యే & రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి,పాశిం.సునీల్ కుమార్ స్పష్టంచేశారు. ఆయన శుక్రవారం గూడూరు పట్టణంలోని దేశ ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగామరియువారుప్రజాసేవలో25సంవత్స రాలుపూర్తిచేసుకున్నశుభ సందర్భంగాసేవాసంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగాబీజేపీ నాయకులు గూడూరు ఆదిశంకర కాలేజ్ నందు ఏర్పాటు చేసిన మెగా రక్తధాన శిభిరం కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే. పాశిం.

మాట్లాడుతూదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 76వజన్మదినంసందర్భం గా నిన్న అంత మేమందరం ఆశీర్వాద దీపోత్సవం కార్యక్రమం చేపట్టామని అన్నారు. అలాగే ఈ రోజు బీజేపీ నాయకులతో కలసి గూడూరు లోని అది శంకర్ కాలేజ్ నందుఏర్పాటు చేసిన రక్తదానం శిభిరంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.ఈ దేశానికి అయన ప్రధాన మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రం లో మన నాయకుడు చంద్రబాబు నాయుడు నిధులును మంజూరు చేయంచుకోని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. గతప్రభుత్వంలోరాజదాని అభివృద్ధికి ఒక్కరూపాయి కూడ ఖర్చుపెట్టాలెదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం చేతుల మీదుగా శంఖు స్థాపన చేసిన అమరావతి ఈ రోజు ఎంత అభివృద్ధి పథంలో నడుస్తుందో మన అందరికి తెలుసున్నారు. ఈ రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలను మంజూరు చేశారని. అలాగే దేశ ప్రధానిగా అయనఉన్నారు. కాబట్టే ఆపరేషన్ సింధూర్అంతవిజయవంతంఅయిందన్నారు.కాబట్టి వారు ఆయురారోగ్యాలతో మరెన్నో సేవలు మన దేశానికిమనఆంధ్రప్రదేశ్‌కుఅందించాలనిమనస్ఫూర్తిగాకోరుకుంటున్నానుఎమ్మెల్యే పాశిం. సునీల్ కుమార్అనిఅన్నారు.ఈకార్యక్రమం లో గూడూరు బీజేపీ నాయకులు. టీడీపీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు..

## ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:





ఆత్మకూరులో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మకూరులోని వెస్ట్ ఎంపీపీఎస్ పాఠశాల ప్రాంగణంలో రూ.28.30 లక్షల వ్యయంతో నిర్మించిన భవిత భవనాన్ని చిన్నారులతో కలిసి మంత్రి ప్రారంభించారు.

అనంతరం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ.53 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వనరుల కేంద్రం (ఎంఆర్సీ), మండల విద్యాశాఖాధికారి కార్యాలయ భవనాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యా రంగంలో అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, విద్యాశాఖ అధికారులు, స్థానిక

## ప్రతి అధికారి ప్రజల కోసమే పని చేయాలి : అలసత్వం వహిస్తే చర్యలే ఎమ్మెల్యే డాక్టర్ నెలవల. విజయశ్రీ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:



ప్రభుత్వంలో పనిచేస్తున్న ప్రతి అధికారి ప్రజల శ్రేయస్సు, సమస్యల పరిష్కారం కోసమే పనిచేయాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు అన్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్పష్టం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే తడ మండల పరిధిలోని మా బట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ గ్రామంతో పాటు, పరిసర ప్రాంత గ్రామాల నుండి ప్రజలు సమర్పించిన వినతులను స్వీకరించి వారి సమస్యను బట్టి ఆయా శాఖల అధికారులకు అందజేస్తూ, నిర్ణీత గడువులోపు ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై నమ్మిక తో ఈ కార్యక్రమానికి హాజరై సమర్పించిన అర్జీలకు పరిష్కారం చూపితేనే ఈ కార్యక్రమానికిపరమార్థం ఉంటుందని పేర్కొన్నారు. అన్ని శాఖలకు సంబంధించిన55 ఫిర్యాదులు సమర్పించినట్లు అధికారులు వివరించారు. అధికంగా31 రెవిన్యూ ఫిర్యాదులే అందాయి.

అనంతరం రానున్న స్థానికల ఎన్నికల దృష్ట్యా మండల టిడిపి నాయకులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, సంక్షేమ పథకాలు అమలు వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికే పార్టీ కేడర్ ప్రణాళికతో పని చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సెల్వం, మత్స్యకార సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మన శ్రీధర్, పార్టీ నాయకులు రాజారెడ్డి, తాసిల్దార్ రవికుమార్, పిహెచ్ సి డాక్టర్, పలు శాఖల అధికారులు, పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ లు ప్రజలు హాజరయ్యారు.

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగనీరు అందించడమే ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:

నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు పరిధిలోని కొత్తకాయలతిప్ప మరియు పెద్దపల్లవపాలెం గ్రామాలలో నూతనంగా నిర్మించిన 60,000 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ లాంఛనంగా ప్రారంభించారు. ప్రతి గడపకూ స్వచ్ఛమైన రక్షిత మంచినీటిని నిరంతరాయంగా అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఈ నిర్మాణాలే నిదర్శనం. పల్లెల్లో మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లక్కు పెద్దిరాజు లక్కు బాలాజీ లక్కు వెంకటేశ్వరరావు లక్కు రాంబాబు లక్కు బాబి పిప్పళ్ళ హరిబాబు కూటమి నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి వినతి

### మదర్ తెరిసా దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు చిక్కాల వాసు ఆధ్వర్యంలో వినతి సమర్పించిన సంఘస్తులు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:





నియోజకవర్గ స్థాయి మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోరుతూ మదర్ థేరిసా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు చిక్కాల వాసుతో కలిసి సంఘ సభ్యులు వినతిపత్రం అందజేశారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సంఘం సభ్యులు, వాటికి సంబంధించి ప్రభుత్వం నుంచి తగిన చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని కోరారు.

దివ్యాంగులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, సౌకర్యాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘం సభ్యులు తెలిపారు.

## భారత్--నేపాల్ వాణిజ్య, రవాణా మరియు అనధికార వాణిజ్య నియంత్రణపై అంతర్-ప్రభుత్వ ఉపసంఘ సమావేశం న్యూఢిల్లీలో నిర్వహణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18, 2026:**

వాణిజ్యం, రవాణా మరియు అనధికార వాణిజ్య నియంత్రణలో సహకారానికి సంబంధించిన భారత్--నేపాల్ అంతర్-ప్రభుత్వ ఉపసంఘం (IGSC) సమావేశం 2026 సెప్టెంబర్ 16--17 తేదీల్లో న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో జరిగింది.

భారత ప్రతినిధి బృందానికి కేంద్ర ప్రభుత్వ వాణిజ్య శాఖ సంయుక్త కార్యదర్శి ఉజ్వల్ కుమార్ ఘోష్ నాయకత్వం వహించగా, నేపాల్ ప్రతినిధి బృందానికి నేపాల్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి బుద్ధ బహదూర్ గురుంగ్ నాయకత్వం వహించారు. ఇరు దేశాలకు చెందిన సంబంధిత మంత్రిత్వ శాఖలు, విభాగాల సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వాణిజ్యం, వాణిజ్య సంబంధిత అంశాలను సమగ్రంగా పరిశీలించడం, ద్వైపాక్షిక వాణిజ్యం మరియు రవాణాను సులభతరం చేయడంలో IGSC ఒక ముఖ్యమైన ద్వైపాక్షిక సంస్థాగత వేదికగా పనిచేస్తోంది.

సమావేశంలో మార్కెట్ ప్రవేశం, కస్టమ్స్, వాణిజ్య సౌలభ్యం, ప్రమాణాలు, ఆహార భద్రత, మొక్కల ఆరోగ్య పరిరక్షణ చర్యలు, ఔషధాలు, వైద్య పరికరాలు, ఆయుష్ ఉత్పత్తులు, సరిహద్దు మౌలిక సదుపాయాలు, రైలు మరియు రోడ్డు అనుసంధానం తదితర వాణిజ్య సంబంధిత అంశాలపై ఇరు పక్షాలు విస్తృతంగా సమీక్షించాయి.

భారత్, నేపాల్ దేశాలకు చెందిన ఉత్పత్తులకు మరింత విస్తృతమైన మార్కెట్ ప్రవేశం కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరు పక్షాలు చర్చించాయి. వ్యవసాయ ఉత్పత్తులు, పాల ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, ఔషధాలు, వైద్య పరికరాలు, ఆయుష్ ఉత్పత్తులతో పాటు ప్రమాణాలు, మొక్కల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన నిబంధనలపై కూడా చర్చ జరిగింది.

కస్టమ్స్ సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, వాణిజ్యాన్ని సులభతరం చేయడంపై కూడా ఇరు పక్షాలు చర్చించాయి. ఇందులో సరుకులు చేరుకునే ముందే సమాచార మార్పిడి, మూలదేశ ధృవపత్రాల ఎలక్ట్రానిక్ ధృవీకరణ, కస్టమ్స్ ఆటోమేషన్, డిజిటలైజేషన్ వంటి అంశాలు ఉన్నాయి. వర్తించే నిబంధనలకు అనుగుణంగా చట్టబద్ధమైన వాణిజ్యాన్ని సులభతరం చేయడంతో పాటు, ప్రాధాన్య వాణిజ్య సదుపాయాల దుర్వినియోగాన్ని నిరోధించేందుకు అవసరమైన వ్యవస్థలను బలోపేతం చేయడంపై చర్చలు ప్రధానంగా దృష్టి సారించాయి.

రవాణా, అనుసంధానంపై ప్రత్యేక దృష్టి

రవాణా, అనుసంధానం అంశాలు సమావేశంలో కీలకంగా చర్చించబడ్డాయి. రైలు, రోడ్డు అనుసంధానం, సరకు రవాణా, సమగ్ర చెక్‌పోస్టులు, భూ పోర్టుల మౌలిక సదుపాయాలను ఇరు పక్షాలు సమీక్షించాయి.

ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను మరింత సమర్థవంతంగా వినియోగించడం, ద్వైపాక్షిక మరియు ట్రాన్సిట్ వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తున్న కార్యాచరణపరమైన అడ్డంకులను తొలగించడం వంటి అంశాలపై కూడా దృష్టి సారించారు.

ప్రమాణాలు, ఆహార భద్రత, మొక్కల క్వారంటైన్, నాణ్యత అనుగుణత అంచనా రంగాల్లో కొనసాగుతున్న సహకారాన్ని ఇరు పక్షాలు స్వాగతించాయి. సంస్థాగత సహకారం, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని కూడా గుర్తించాయి.

చట్టబద్ధమైన సరిహద్దు వాణిజ్యాన్ని సులభతరం చేయడం, అనధికార వాణిజ్యం మరియు వాణిజ్య మోసాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత సంస్థల మధ్య నిరంతర సహకారం అత్యంత ముఖ్యమని ఇరు పక్షాలు పేర్కొన్నాయి.

స్నేహపూర్వక, నిర్మాణాత్మక వాతావరణంలో ఈ సమావేశం జరిగింది. ఇప్పటికే ఏర్పాటు చేసిన సంస్థాగత వ్యవస్థల ద్వారా పరస్పర సంప్రదింపులను కొనసాగించాలని, మరింత సాంకేతిక పరిశీలన అవసరమైన అంశాలపై నిర్ణీత కాలవ్యవధిలో తదుపరి చర్యలు చేపట్టాలని ఇరు దేశాలు అంగీకరించాయి.

భారత్, నేపాల్ దేశాల మధ్య చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు అత్యంత సన్నిహితంగా ఉన్నాయి. నేపాల్‌కు భారత్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండటంతో పాటు, పెట్టుబడులకు కూడా ప్రధాన వనరుగా కొనసాగుతోంది.

IGSC సమావేశంలో జరిగిన చర్చలు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, రవాణా అనుసంధానం మరియు ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాయని భావిస్తున్నారు.

## రవాణా రంగ కార్మికుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించడం అభినందనీయం: మంత్రి పొన్నం ప్రభాకర్

## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**

సెప్టెంబర్ 18: రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను విద్యలో ప్రోత్సహించేందుకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ సీఎస్ఆర్ లో భాగంగా మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించడం అభినందనీయమని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

శుక్రవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎస్ఆర్ స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు.

"యువ మేధస్సుకు ప్రోత్సాహం - ఉజ్వల భవిష్యత్తుకు బాట" అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 750 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, గార్డియన్లు, ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డా. జి. ముకుంద్ రెడ్డి, ఐఏఎస్, రక్షిత కె. కృష్ణమూర్తి, ఐపీఎస్ , కుమార్ మెలుగారం, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుదర్శన్ హొల్లా బాల్నాడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రవాణా రంగంలో పనిచేస్తున్న



కార్మికుల పిల్లలు విద్యలో ప్రతిభ కనబరచి ఉన్నత స్థాయికి ఎదగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మెరిట్ స్కాలర్‌షిప్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు అందిస్తున్న ప్రోత్సాహమని అన్నారు. "ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు.

ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, ఇంజనీర్, అడ్వకేట్,, లీడర్ ఏది కావాలనుకున్నా ఆ లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలి" అని మంత్రి సూచించారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం సూచించినట్లుగా కలలు కనాలని, ఆ కలలను సాకారం చేసుకునేందుకు కష్టపడాలని విద్యార్థులకు మంత్రి పిలుపునిచ్చారు. రవాణా రంగంలో పనిచేస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని, విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రుల కష్టానికి తగిన గౌరవం తీసుకురావాలని కోరారు. నేడు మీకు అందుతున్న స్కాలర్‌షిప్‌ను ఒక మెట్టుగా భావించి, రేపు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కష్టపడాలి. మీ విజయం మీ తల్లిదండ్రుల కష్టానికి నిజమైన గౌరవం" అని మంత్రి అన్నారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

రవాణా శాఖ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై కూడా మంత్రి ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక్క చిన్న అజాగ్రత్త, నిర్లక్ష్యం కుటుంబాలను విషాదంలోకి నెట్టే అవకాశం ఉందని, అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని సూచించారు.

"వాహనం నడిపేటప్పుడు మన ప్రాణంతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి" అని మంత్రి అన్నారు.

రోడ్ సేఫ్టీపై ప్రమాణం

ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి మంత్రి రోడ్డు భద్రతపై ప్రమాణం చేయించారు. "జాగ్రత్తగా నడుద్దాం.. సురక్షితంగా ప్రయాణిద్దాం.. మన ప్రాణాలను, ఎదుటివారి ప్రాణాలను కాపాడుదాం" అని మంత్రి పిలుపునిచ్చారు.

## సురక్షిత అసంక్రమిత వ్యాధుల చికిత్సపై దృష్టి

## NIHFలో ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం 2026 నిర్వహించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

**-రోగి భద్రతకు నాణ్యత హామీలో నిర్మాణాత్మక, కాలపరిమితి విధానం అత్యంత కీలకం: అదనపు కార్యదర్శి, ఎన్‌హెచ్‌ఎం మిషన్ డైరెక్టర్ ఆరాధనా పట్నాయక్**

**-పెరుగుతున్న అసంక్రమిత వ్యాధుల భారాన్ని ఎదుర్కొనేందుకు రోగి భద్రతను మరింత బలోపేతం చేయాలి: ఆరాధనా పట్నాయక్**

**-సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలపై సమిష్టి నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ జాతీయ రోగి భద్రతా ప్రతిజ్ఞసురక్షిత చీజణ సంరక్షణ, రోగి భద్రతలో రాష్ట్రాల వినూత్న కార్యక్రమాలపై సాంకేతిక సమావేశాల్లో చర్చ**

**ట్రైనెట్ న్యూస్,న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18, 2026:**

కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని చీ×ఎఖీఔ ఆడిటోరియంలో "అసంక్రమిత వ్యాధులకు సురక్షిత సంరక్షణ" (Safe Care for Noncommunicable Diseases - - NCDs) అనే ప్రధాన ఇతివృత్తంతో ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం 2026ను నిర్వహించారు.

అసంక్రమిత వ్యాధుల నివారణ నుంచి దీర్ఘకాలిక చికిత్స వరకు అన్ని దశల్లో రోగి భద్రత, వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంపై ఈ జాతీయ కార్యక్రమం ప్రధానంగా దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో విధాన రూపకర్తలు, వైద్యరంగ నాయకులు, ప్రజారోగ్య నిపుణులు, వైద్యులు, నాణ్యత నిర్వహణ నిపుణులు, అభివృద్ధి భాగస్వాములు, రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) మిషన్ డైరెక్టర్ ఆరాధనా పట్నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోగి భద్రతను బలోపేతం చేయడం, వైద్య సేవల నాణ్యతను పెంపొందించడం, మరింత సురక్షితమైన ఆరోగ్య వ్యవస్థలను నిర్మించడం పట్ల కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

రోగి భద్రత ఒకే కార్యక్రమం లేదా ఒకే విభాగానికి సంబంధించిన బాధ్యత కాదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా అసంక్రమిత వ్యాధుల నివారణ, నిర్ధారణ, చికిత్స, దీర్ఘకాలిక నిర్వహణ వంటి ప్రతి దశలోనూ రోగి భద్రత ఆరోగ్య వ్యవస్థలో అంతర్భాగంగా ఉండాలని పేర్కొన్నారు.

దేశంలో పెరుగుతున్న అసంక్రమిత వ్యాధుల భారాన్ని ప్రస్తావిస్తూ, భారతదేశంలో సంభవిస్తున్న మొత్తం మరణాల్లో దాదాపు 63 శాతం చీజణల కారణంగానే జరుగుతున్నాయని ఆమె తెలిపారు. అందువల్ల వైద్య సేవల అందజేతలో రోగి భద్రత అత్యంత కీలక అంశంగా మారిందన్నారు.

ప్రజారోగ్య రంగంలో ఇటీవల సాధించిన పురోగతిని వివరిస్తూ, చీఖీనూ-6 నివేదిక ప్రకారం దేశంలో 96 శాతం టీకాలు, 90.6 శాతం సంస్థాగత ప్రసవాలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారానే జరుగుతున్నాయని పేర్కొన్నారు.

వైద్య సంస్థల్లో నాణ్యత, భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా రోగులను ఒక వైద్య




కేంద్రం నుంచి మరొక కేంద్రానికి పంపే రిఫరల్ వ్యవస్థ, చికిత్స నిరంతరతపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా చేసి ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచవచ్చని చెప్పారు.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నాణ్యత మెరుగుదల చర్యలను వేగవంతం చేయాలని ఆరాధనా పట్నాయక్ పిలుపునిచ్చారు. 2027 మార్చి నాటికి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్--సబ్ హెల్త్ సెంటర్లకు (AAM-SHCs) 100 శాతం నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ (చీూఇూ) సర్టిఫికేషన్ సాధించేందుకు స్పష్టమైన రోడ్‌మ్యాప్, కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

ఆ తరువాత ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్--ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (ూూవీ-ూఎజం) కూడా సర్టిఫికేషన్ సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని స్థాయిల వైద్య సేవల్లో రోగి భద్రతా సంస్కృతిని సంస్థాగతంగా స్థిరపరచడానికి నాణ్యత హామీలో నిర్మాణాత్మకమైన, కాలపరిమితి విధానం అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు.

ప్రారంభ సమావేశం ముగింపులో జాతీయ రోగి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. దేశవ్యాప్తంగా మరింత సురక్షితమైన వైద్య సేవలు అందించడం, ఆరోగ్య సేవల నాణ్యతను బలోపేతం చేయడం పట్ల వైద్యరంగంలోని భాగస్వాములందరి సమిష్టి నిబద్ధతను ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

అసంక్రమిత వ్యాధుల సురక్షిత చికిత్సపై సాంకేతిక సదస్సు

తదుపరి సాంకేతిక కార్యక్రమంలో "అసంక్రమిత వ్యాధులకు సురక్షిత సంరక్షణ" అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఇందులో ప్రముఖ నిపుణులు పాల్గొని చీజణ చికిత్సలో ఎదురయ్యే రోగి భద్రతా సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు.

అసంక్రమిత వ్యాధుల చికిత్సలో సంభవించే హాని, చీజణ సేవల్లో రోగి భద్రతను బలోపేతం చేయడం, డిజిటల్ హెల్త్ సాంకేతికతను వినియోగించడం, ఇతర అనుబంధ వ్యాధులు ఉన్న రోగులకు వివిధ చికిత్సా దశల్లో సురక్షిత సంరక్షణ అందించడం, మందుల వినియోగంలో భద్రతను పెంపొందించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

రాష్ట్రాల వినూత్న కార్యక్రమాలకు ప్రాధాన్యం

విధానాలను ఆచరణలోకి తీసుకురావడం, రాష్ట్రాల్లో రోగి భద్రత, వైద్య సేవల నాణ్యత మెరుగుదల కార్యక్రమాలను అమలు చేయడంపై కూడా సమావేశంలో చర్చించారు.

వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తమ వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ పద్ధతులను పంచుకున్నారు. వీటిలో జార్ఖండ్‌లో వృద్ధులకు సమగ్ర మధుమేహం, అధిక రక్తపోటు స్క్రీనింగ్ విధానం, కేరళలో అసంక్రమిత వ్యాధుల నివారణ, నియంత్రణ కోసం 'హృద్యరాగం' కార్యక్రమం, రాజస్థాన్‌లో SETU ఆన్‌లైన్ రిఫరల్ అప్లికేషన్ వంటికార్యక్రమాలు ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డాయి.

ప్రాంతీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక విధానాలను రూపొందించడం, రాష్ట్రాల మధ్య జ్ఞానాన్ని పంచుకోవడం, విజయవంతమైన విధానాలను ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయడం ద్వారా అన్ని స్థాయిల ఆరోగ్య సేవల్లో రోగి భద్రతను బలోపేతం చేయవచ్చని ఈ అనుభవాలు వెల్లడించాయి.

దేశంలో వైద్య సేవల నాణ్యత, రోగి భద్రతకు సంబంధించిన సంస్థాగత వ్యవస్థలను కూడా కేంద్ర ప్రభుత్వం బలోపేతం చేస్తోంది. ఇందులో నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ (చీూఇూ), నేషనల్ పేషెంట్ సేఫ్టీ ఇంప్లిమెంటేషన్ ఫ్రేమ్‌వర్క్ వంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం 2026 వివిధ భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకురావడం, అనుభవాలు, ఉత్తమ పద్ధతులను పంచుకోవడం, అన్ని స్థాయిల వైద్య సేవల్లో రోగి భద్రతా సంస్కృతిని మరింత బలోపేతం చేయడం కోసం ముఖ్యమైన వేదికగా నిలిచింది.

సార్వత్రిక ఆరోగ్య కవరేజ్‌లో అంతర్భాగంగా వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచడం, రోగి భద్రతను ముందుకు తీసుకెళ్లడం పట్ల భారత ప్రభుత్వం కొనసాగిస్తున్న కట్టుబాటును ఈ జాతీయ కార్యక్రమం ప్రతిబింబించింది.

చర్చలు, జ్ఞాన మార్పిడి, సమిష్టి చర్యల ద్వారా ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తూ "జీవితాంతం సురక్షిత సంరక్షణ -- ఝుటవ ఝుతీవ టశీతీ ాఱటవ" అనే లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ కార్యక్రమం దోహదపడింది.

ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భాగస్వామ్య సంస్థలకు చెందిన పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. వారిలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి (పాలసీ) సిబిన్ సి., చీనూ=జ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రజ్ఞా శర్మ, చీఎవీ డైరెక్టర్ దీపక్ సోని, చీ×ఎఖీఔ డైరెక్టర్ డాక్టర్ బినోద్ కుమార్ పాత్రో, చీనూ=జ నాణ్యత, రోగి భద్రత సలహాదారు డాక్టర్ రాజీవ్ పార్ని తదితరులు ఉన్నారు. వీరితో పాటు విధాన రూపకర్తలు, వైద్యరంగ ప్రముఖులు, సాంకేతిక నిపుణులు, అభివృద్ధి భాగస్వాములు, రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం గురించి

ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ ఆమోదం అనంతరం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ప్రపంచ రోగి భద్రతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. సురక్షితమైన వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, కార్యాచరణను ప్రోత్సహించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం.

2026 సంవత్సరానికి "అసంక్రమిత వ్యాధులకు సురక్షిత సంరక్షణ" అనే ఇతివృత్తాన్ని నిర్ణయించారు. అసంక్రమిత వ్యాధుల నివారణ నుంచి చికిత్స, దీర్ఘకాలిక నిర్వహణ వరకు ప్రతి దశలో రోగులకు హాని కలగకుండా సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలను అందించాల్సిన అవసరాన్ని ఈ ఇతివృత్తం ప్రధానంగా ప్రతిపాదించింది.

## ఎల్నినో ఎదుర్కొనేందుకు కేంద్రం సహకారం అందించాలి -సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 18:**

మదాపూర్ లో జరుగుతున్న దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ మంత్రుల సదస్సులో శుక్రవారం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పీఎంఏవై-జీ పథకంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రానికి 2 లక్షల ఇండ్లను కేటాయించిన సందర్భంగా కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు.

11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని గత జూలైలో కేంద్రమంత్రికి ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.

రాష్ట్ర డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్షల ఇండ్లను కేటాయించాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎల్నినో ప్రభావంపై కేంద్ర మంత్రికి సీఎం వివరించారు.

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని సీఎం చెప్పారు. ఎల్నినో నేపథ్యంలో తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని సీఎం కేంద్రమంత్రి కి వివరించారు. వ్యవసాయ రంగంలో ఎల్నినో పరిస్థితులను



ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని సీఎం కోరారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నామని,

సన్న వడ్లకు రూ.500 బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నామని, అదే విధంగా ఎల్నినో నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులకు ప్రోత్సహిస్తున్నట్లు ముఖ్యమంత్రి సీఎం వివరించారు.

250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్స్, వెజిటెబుల్ మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం కేంద్ర మంత్రి కి తెలిపారు.

పంట మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి సహకరించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సీఎం రేవంత్ రెడ్డి కోరారు.ఖ

## వచ్చే ఏప్రిల్ నాటికి పనులు పూర్తి కావాల్సిందే...

## గత పుష్కరాల్లో తలెత్తిన సవాళ్లు ఈసారి పునరావృతం కావొద్దు

**- ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుని సమష్టిగా ఏర్పాట్లు చేయండి**

**- "గోదావరి పుష్కరాలు-2027" కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 18 :**

కుంభమేళా తరహాలోనే రాబోయే గోదావరి పుష్కరాలను నిర్వహించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని, అందుకు అనుగుణంగా వచ్చే ఏప్రిల్ నాటికి పనులు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుని సమష్టిగా ముందుకెళ్లాలని అధికారులను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. గత పుష్కరాల్లో తలెత్తిన సవాళ్లు ఈసారి పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో నిర్వహించిన "గోదావరి పుష్కరాలు - 2027" కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా... గోదావరి పుష్కరాల సన్నద్ధత, ప్రముఖ దేవాలయాల వద్ద అభివృద్ధి పనులు, ఘాట్ల నిర్మాణం, రవాణా, మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్ల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పుష్కర ఏర్పాట్లలో సమన్వయ లోపం తలెత్తకుండా జిల్లాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. రద్దీ అధికంగా ఉండే టైర్-1 ప్రాంతాల్లో అత్యాధునిక సాంకేతికతతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన అదనపు ఏర్పాట్లపై ఘాట్ల వారీగా ప్రత్యేకంగా కలెక్టర్లతో క్షేత్రస్థాయి అధ్యయనం చేయించామన్నారు. పుష్కరాలు మొదలయ్యే నాటికి పూర్తయ్యే అవకాశమున్న





పనులకే తొలుత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. చివరి వరకూ వేచి చూడకుండా గ్రౌండ్ రియాల్టీకి అనుగుణంగా ప్రతి పనికి ఒక నిర్దేశిత గడువును విధించుకోవాలని ఆదేశించారు. ఆయా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఇంటిగ్రేటెడ్ డ్యాష్‌బోర్డ్‌ను వెంటనే అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. ఇంజినీర్ల కొరత తలెత్తకుండా ఆర్అండ్‌బీ, ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలన్నారు. పుష్కరాల సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని చెప్పారు. భద్రాచలం వద్ద ఎస్‌టీపీ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఎన్ని నిధులనైనా కేటాయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని, పుష్కర ఏర్పాట్లు, పనుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని తేల్చి చెప్పారు.

## చదువుతోపాటు వృత్తి విద్యపై అవగాహన అవసరం..

**పిఠాపురం, సెప్టెంబర్ 18, ట్రైనెట్ న్యూస్**

విద్యార్థులు చదువుతోపాటు వృత్తి విద్యపై కూడా దృష్టి సారించాలని బాదం మాధవరావు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్యాంబాబు సూచించారు. శుక్రవారం పాఠశాల వొకేషనల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్థానిక బ్యూటీ పార్లర్, రాధాకృష్ణ డ్రెస్సెస్, స్టూడియో, టైలరింగ్ కేంద్రాలను సందర్శించి ఆయా వృత్తులపై అవగాహన పొందారు. చదువుతోపాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా




భవిష్యత్తులోఉపాధిఅవకాశాలనుఅందిపుచ్చుకోవచ్చని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రా అండ్ రస్టిక్, బోల్డ్‌గా 'డానీ' ఫస్ట్ స్ట్రైక్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:**

రిజ్వాన్ ఎంటర్టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ బ్యానర్‌ల మీద రిజ్వాన్ నిర్మాణంలో కళ్యాణ్‌జీ గోగన తెరకెక్కిస్తున్న చిత్రం 'డానీ'. ఈ సినిమాలో ఆశిష్ గాంధీ, సేజల్ గుప్తా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. రొమాంటిక్ క్రైమ్ డ్రామాగా రానున్న ఈ మూవీ నుంచి ఫస్ట్ స్ట్రైక్ ను తాజాగా విడుదల చేశారు.

'నువ్వు బీచ్‌కి ఎప్పుడూ ఒంటరిగా వస్తావా?'.. అని అమ్మాయి అడగడం.. 'నేను బీచ్‌కి రావాలంటే కచ్చితంగా అమ్మాయి ఉండాల్సిందే' అని హీరో చెప్పే డైలాగ్.. ఆ తర్వాత వచ్చే బోల్డ్ డైలాగ్, బీచ్‌లో అమ్మాయి అందాలు ఇలా అన్నీ కూడా యూత్ ఆడియెన్స్‌ని ఆకట్టుకునేలా ఉన్నాయి. ఇక ఈ టీజర్‌ని గమనిస్తే కావాల్సినంత యాక్షన్‌తో పాటు రొమాన్స్ కూడా ఉందని అర్థం అవుతోంది. బోల్డ్, రా అండ్ రస్టిక్‌గా 'డానీ' రానుందని ఈ ఫస్ట్ స్ట్రైక్ చెప్పకనే చెబుతోంది.

కళ్యాణ్‌జీ గోగన--ఆశిష్ గాంధీ కాంబినేషన్‌లో వచ్చిన 'నాటకం', 'కళింగ' చిత్రాలు ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకున్నాయి. ఇప్పుడు ఈ సక్సెస్‌ఫుల్ కాంబో మరోసారి 'డానీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుండటంతో సినిమాపై ఆసక్తి, క్యూరియాసిటీ మరింత పెరుగుతోంది.

డానీ ఫస్ట్ స్ట్రైక్ లోని విజువల్స్, కెమెరా వర్క్ టాప్ నాచ్‌లో ఉంది. సాయి కార్తీక్ బీజీఎం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ మూవీకి ఖుషి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏకే ఆనంద్ కెమెరామెన్‌గా, మణికాంత్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఇతర అప్డేట్లను మేకర్స్ ప్రకటించనున్నారు. ఇక అక్టోబర్ లో ఈ




సినిమాను గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు.

తారాగణం : ఆశిష్ గాంధీ, సేజల్ గుప్తా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ తదితరులు

**సాంకేతిక సిబ్బంది:**

దర్శకుడు: కళ్యాణ్‌జీ గోగన
నిర్మాతలు: రిజ్వాన్
సమర్పణ: కొల్లి గోపాల కృష్ణ
సంగీత దర్శకుడు: సాయికార్తీక్
సహ నిర్మాత: ఖుషి
సినిమాటోగ్రాఫర్: ఏకే ఆనంద్
ఎడిటర్: మణికాంత్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: భార్గవ్ తోట
యాక్షన్ కొరియోగ్రఫీ: రామ్ సుంకర, కళ్యాణ్‌జీ గోగన
కో-డైరెక్టర్: సాయిరామ్ జల్లా
సౌండ్ డిజైన్: రిథమ్ స్టూడియోస్
పబ్లిసిటీ డిజైన్: కోటి వర్క్స్
PRO: సాయి సతీష్

# 25 మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్‌తో దూసుకుపోతోన్న జీ5 ఒరిజినల్ సిరీస్ 'పంచనామా'

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:**

జీ5 గత వారం 'పంచనామా' అన ఓ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రముఖ నటుడు భరత్ శ్రీనివాసన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సెప్టెంబర్ 11 నుంచి జీ5లో స్ట్రీమింగ్ అవుతూ ఉంది. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌కి నిర్మాత, షో రన్నర్‌గా ఉదయభాను వ్యవహరించారు. ఆరు ఎపిసోడ్స్‌తో వచ్చిన ఈ మొదటి సీజన్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. ఆరు ఎపిసోడ్స్ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉండటంతో ఆడియెన్స్ ఈ సిరీస్‌ను ఎక్కువగా వీక్షిస్తున్నారు.

వరుసగా మూడు హత్యలు జరగడం, పోలీస్ ఇన్వెస్టిగేషన్, ఒక్క క్లూ కూడా దొరక్కపోవడం, చివరకు ఈ హత్యల వెనుకున్న కారణాన్ని తెలుసుకోవడం.. వంటి ఆసక్తికరమైన అంశాలతో 'పంచనామా' సిరీస్ ఎంతో ఉత్కంఠభరితంగా మారింది. ఈ మొదటి సీజన్ క్లైమాక్స్ కూడా ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ఎండింగ్ చూస్తే ఇది అంతం కాదు.. ఆరంభం అన్నట్టుగా ఉంటుంది. ఇక వెంటనే రెండో సీజన్ చూసేయాలన్నంత ఇంట్రెస్ట్ కలిగించేలా ఈ మొదటి సీజన్‌ను తెరకెక్కించారు.

'Panchanamaµ on ZEE5 App. Click here to watch it. https://zee5.onelink.me/RIQq/zzk4yax6

పోలీస్ ఇన్వెస్టిగేషన్, క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్‌లను ఇష్టపడే






ప్రేక్షకులకు 'పంచనామా' కచ్చితంగా నచ్చుతుంది. అందుకే జీ5లో కేవలం వారం రోజుల్లోనే 25 మిలియన్ల డిజిటల్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను క్రాస్ చేసింది. పోలీస్ ఆఫీసర్‌గా భరత్ యాక్టింగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. కొత్త యాంగిల్‌లో భరత్ తన పాత్రను పోషించారు. మోహన్ శ్రీవత్స మేకింగ్, నరేష్ కుమరన్ ఆర్ఆర్, సందీప్ కాంత్ కెమెరావర్క్ ఇవన్నీ కూడా సిరీస్‌ను నిలబెట్టాయి. ఈ సిరీస్‌లో మేధా రెడ్డి, శివాజీ రాజా, చరణ్ బాబు, రూపా లక్ష్మీ, రాధిక ప్రీతి, సూర్య, శ్రీజ పోషించిన పాత్రలు అందరినీ ఆకట్టుకుంటాయి.

# ఆటో చోరీ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:**



గొల్లప్రోలు మండలం చేబ్రోలు ఈబీసీ కాలనీ మెయిన్ రోడ్డు సమీపంలో పార్క్ చేసిన ప్యాసింజర్ ఆటో చోరీ కేసులో ముగ్గురు నిందితులకు పిఠాపురం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వెంకట అపర్ణ జైలు శిక్ష విధించారు. 2025 ఫిబ్రవరి 10న జరిగిన చోరీపై గొల్లప్రోలు ఎస్ఐ ఎన్. రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో పెమ్మడి ఆశీర్వాదం, పెందుర్తి లోవరాజు, కళ్ళు కృష్ణ అర్జున్‌లను నిందితులుగా గుర్తించి చోరీకి గురైన ఆటోను రికవరీ చేసి అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులకు ఏడాది జైలు శిక్ష, ఏ3 నిందితుడికి మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రభుత్వం తరఫున ఇన్‌చార్జ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. నాగరాజు వాదనలు వినిపించారు. కేసు పర్యవేక్షణలో పిఠాపురం సీఐ జి.వి.వి. సత్యనారాయణ, గొల్లప్రోలు ఎస్ఐ ఎన్. రామకృష్ణ, కోర్టులో సకాలంలో హాజరుపరచడంలో కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ వై. లచ్చిబాబును పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

# యర్రవరంలో సెప్టెంబర్ 25న వందేమాతరం 150 వార్షికోత్సవ వేడుకలు



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:**

వందేమాతరం గేయం ఆలపించడం ప్రారంభమై సెప్టెంబర్ 25 నాటికి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగాఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం గ్రామంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్, శ్రీ సూర్య, శ్రీ సత్య, ఫ్యూచర్ మైండ్స్, నైపుణ్య, ప్రధానమంత్రిఎంపీయూపీపాఠశాలలప్రధానోపాధ్యాయుల ను ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తోట రాఘవరావు, కూరాకుల రాజా కలిసి ఆహ్వానించారు.ఈ నెల

25న ఉదయం 10 గంటలకు శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో అన్ని పాఠశాలల విద్యార్థులు ముక్తకంఠంతో పూర్తి వందేమాతర గేయాన్ని ఆలపించనున్నట్లు తెలిపారు.

# పలువురు టీడిపి లోకి చేరిక

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు సైనికుల్లా పనిచేయాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ పేర్కొన్నారు. శుక్రవారం సామర్లకోట భాస్కర్ కాలనీ కి చెందిన వసంత ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి రంగనాగ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బడుగు శ్రీకాంత్,అడబాలకుమార స్వామి,యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్,కంటే జగదీష్ మోహన్,మలిరెడ్డి ప్రసాద్, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# హీరో శ్రీ నందు నటించిన మగాళ్లు జిందాబాద్ టైటిల్ లాంచ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:**

గోల్డెన్ ఆర్క్ ప్రొడక్షన్ బ్యానర్ పై ప్రసాద్ భాస్కర్ల, చైతన్య వంగవరపు నిర్మాతలుగా యంగ్ హీరో శ్రీ నందు, స్టార్ కమెడియన్స్ వెన్నెల కిషోర్, వైవాహర్ష నటిస్తున్న తాజా చిత్రం మగాళ్లు జిందాబాద్. నార ప్రవీణ్ రచన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం టైటిల్ అనౌన్స్మెంట్ ఈవెంట్ ఘనంగా జరిగింది. తెలుగు స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శిష్యుడిగా నారా ప్రవీణ్ సినిమా టైటిల్ తోనే తన ప్రత్యేకతను చాటుకున్నారు. కామెడీ కంటెంట్ లకు మంచి ఆదరణ దక్కుతున్న ఈ సమయంలో అద్భుతమైన టైటిల్, అంతే వినోదభరితమైన కంటెంట్ తో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు త్వరలో వస్తుందని చిత్ర యూనిట్ తెలిపింది.

డైరెక్టర్ నార ప్రవీణ్ మాట్లాడుతూ.. ఇదొక సెటైరికల్ కామెడీ ఫిలిం అని అందుకోసమే మగాళ్లు జిందాబాద్ అనే టైటిల్ పెట్టామని పేర్కొన్నారు. సొసైటీలో ఆడవారికి దక్కే కంఫర్ట్ గాని, న్యాయం కానీ, సింపతీ కానీ మగాడికి దక్కట్లేదు అనే టాపిక్ ను సెటైరికల్ టోన్ లో డీల్ చేస్తూ ఔట్ అండ్ ఔట్ కామెడీ జెనరేట్ చేశాం అని ,ఇది ఒక సోషల్ సెటైరికల్ మూవీ అని చెప్పారు. దీని మీదే ఈ సినిమా చాలా ఆహ్లాదకరమైన కామెడీతో సాగుతుందని వెల్లడించారు.

హీరోయిన్ లక్ష్మి దుర్గ మాట్లాడుతూ.. మగాళ్లు జిందాబాద్ సినిమా అందరికీ నచ్చుతుందని, తనను నమ్మి మొదటి సినిమాగా అవకాశం ఇచ్చిన నిర్మాతలకు థాంక్స్ చెప్పారు. మంచి సినిమాను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని అందుకే సినిమా జిందాబాద్ అని వెల్లడించారు. మగాళ్లు



జిందాబాద్ సినిమాను తప్పకుండా ఆదరించాలని కోరారు.

హీరో శ్రీ నందు మాట్లాడుతూ మగాళ్లు జిందాబాద్ ఈ టైటిల్ చాలామందిలో ఆలోచనలను రేకెత్తిస్తుంది. మరికొందరికి నవ్వు తెప్పిస్తుంది. ఆడవాళ్లను డామినేట్ చేయడానికి ఈ టైటిల్ పెట్టలేదు. మగవాళ్ళ భావాలు, బాధలు, కష్టాలు చెప్పుకోవడానికి చాలామంది ఆలోచిస్తారు. అలాంటి వారి కోసమే ఈ టైటిల్ అనే హీరో శ్రీ నందు తెలిపారు. మరీ ముఖ్యంగా సమాజంలో ఎదురవుతున్న అనేక సవాలను ఎదుర్కొనే నిలబడుతున్నందుకు మగాళ్లు జిందాబాద్ అంతేకానీ ఆడవాళ్లను తక్కువ చేయడం కాదు, ఆడవాళ్లు ఎప్పుడూ గ్రేట్ అందుకే ఆడవాళ్లు జోహార్ అని అన్నారు. నిజ జీవితంలో మగవాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలను సినిమాలో వినోదభరితంగా చూపించడం కోసమే ఈ సినిమా అని ఆరేళ్ల నుంచి 60 ఏళ్ల వరకు కుటుంబ సమేతంగా హాయిగా నవ్వుకునే సినిమాని తెలిపారు. మగవాళ్లు చాలామంది ఈ సినిమాతో కనెక్ట్ అవుతారని, అప్పుల బాధలు, ఈఎంఐ బాధలు ఇవి మగవాళ్ళకే తెలుసని అన్నారు. సైక్ సిద్ధార్థ్, అగ్లీ స్టోరీ ఈ రెండు సినిమాలను ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లో ఎక్కువమంది చూడలేదు కానీ మగాళ్లు జిందాబాద్ అందరినీ కడుపుబ్బ నవ్విస్తుందని తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఆడియన్స్ తో మీడియా సమక్షంలో పంచుకుంటానని ఇది కేవలం టైటిల్ లాంచ్ మాత్రమే అని హీరో శ్రీ నందు తెలిపారు.

నిర్మాత ప్రసాద్ భాస్కర్ల మాట్లాడుతూ.. హీరో శ్రీ నందుకు ఇప్పటివరకు సరైన కంటెంట్ పడలేదని, మగాళ్లు జిందాబాద్ చిత్రం ఆయనకు కమర్షియల్ గా మంచి మైలేజ్ తీసుకొస్తుందని. ఈ సినిమాలో శ్రీ నందు నటన, డాన్స్, కామెడీ టైమింగ్ అంతా అద్భుతంగా ఉందని తెలిపారు. వెన్నెల కిషోర్, వైవా హర్ష, శ్రీ నందు పోటాపోటీగా నటించి సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లాలని, త్వరలోనే ఆడియన్స్ థియేటర్లో ఎక్స్పీరియన్స్ చేస్తారని వెల్లడించారు.

చిత్రం : మగాళ్లు జిందాబాద్
నటీనటులు : శ్రీ నందు, వెన్నెల కిషోర్, వైవా హర్ష, లక్ష్మి దుర్గ, అక్షర గౌడ తదితరులు
రచన-దర్శకత్వం : నార ప్రవీణ్
నిర్మాతలు : ప్రసాద్ భాస్కర్ల, చైతన్య వంగవరపు
సహ నిర్మాత : రాధిక కర్ల, భాస్కర్ల చంద్రశేఖర్, లక్ష్మీ భవాని
సంగీతం : శ్రీ చరణ్ పాకాల, మదిన్ ఎస్.కె
బ్యాక్ గ్రౌండ్ స్కోర్ : మున్నా కాసి
డిఓపి : సమీర్ కళ్యాణి
ఎడిటింగ్ : శ్రీధర్ సోంపల్లి
ఆర్ట్ : అమ్ము కార్తీక్
పబ్లిసిటీ : ధని ఆలే
పి ఆర్ ఓ : హరీష్ అప్పరాల

# "కళ్యాణం కమనీయం జీవితం" ఈ నెల 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:**

వివిఫై మీడియా ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై, ఖాన్ దురాని, సాహితి ఆవంచ హీరో హీరోయిన్స్ గా రవి లోకిరెడ్డి డైరెక్షన్ లో పైలా ప్రసాద్ రావు, కిషోర్ గుండాల సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "కళ్యాణం కమనీయం జీవితం". ఈ సినిమా ఈ నెల 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అయ్యింది . తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని రాజవంశీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా "కళ్యాణం కమనీయం జీవితం" సినిమా టీమ్ సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు నిర్మాత పైలా ప్రసాద్ రావు మాట్లాడుతూ; రీసెంట్ గా మా కళ్యాణం కమనీయం జీవితం సినిమాని మా ఫ్రెండ్స్ కి , శ్రేయోభిలాషుల కు కొంతమంది మీడియా మిత్రులకు చూపించడం జరిగింది. సినిమాని చూసిన తర్వాత సినిమా చాలా బాగుంది అని మెచ్చుకున్నారు. మంచి వ్యక్తులతో ఈ సినిమా ప్రారంభమైంది. లెజెండరీ రైటర్ విజయేంద్రప్రసాద్ గారు సినిమా పోస్టర్ ను, చంద్రబోస్ గారు పాటను విడుదల చేశారు వి వి వినాయక్ గారు కూడా మా ఈవెంట్ కు వచ్చి మమ్మల్ని ఆశీర్వదించారు. ఈ మూవీ మంచి ఫ్యామిలీ, యూత్ ఓరియంటెడ్ మూవీ గా మా డైరెక్టర్ తీర్చిదిద్దారు. ఈ మూవీలో నటించిన నటి నటులు ది బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారు. శ్రీ మురళి కార్తికేయ మంచి పాటలను, సంగీతాన్ని అందించారు. ఈ నెల 25 న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాము. మూవీ చిన్నదైనా కంటెంట్ చాలా పెద్దది. డైరెక్టర్ రవి లోకిరెడ్డి, రైటర్ అరవింద్ ఏకలవ్య మంచి గా సినిమాని తీర్చిదిద్దారు. ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మకం ఉంది అని అన్నారు

డైరెక్టర్ రవి లోకిరెడ్డి మాట్లాడుతూ: టైటిల్ విని మా నిర్మాతలు ఈ సినిమా ని ఒకే చేశారు.ఇందులో సాంగ్స్, ట్రైలర్ కు మంచిరెస్పాన్స్ వచ్చింది. మేమందరం చాలా కష్టపడి ఈ సినిమాని తీర్చిదిద్దాము. మంచి



పాటలు ఉంటాయి మంచి కథ వుంటుంది మంచి ఎమోషన్ వుంటుంది. నటి నటులు కొత్త వారైనా చాలా బాగా నటించారు. సత్యానంద్ గారు కూడా నటించారు ఆయన ఎంతోమంది నటీనటులకు నటనలో శిక్షణ ఇచ్చారు. సినిమాకొచ్చిన ఆడియెన్స్ డిసప్పాయింట్ అవ్వరు. 100 రూపాయలు పెట్టి టికెట్ కొంటే దానికి డబల్ మీరు ఎంజె చేస్తారు చాలా ట్విస్టులు ఉంటాయి. ఈనెల 25 న ఆంధ్ర తెలంగాణ లో సినిమా రిలీజ్ అవుతుంది. సినిమా చూసి మమ్మల్ని బ్లెస్ చేయండి. సినిమా చూసిన వారు అసలు డిసప్పాయింట్ అవ్వరు ఇది నా ఛాలెంజ్ అని అన్నారు

కీలక పాత్రలో నటించిన విషిక మాట్లాడుతూ: దర్శకుడు రవి కష్టాన్ని నేను దగ్గరుండి చూసా ఫైనల్ గా మూవీ రిలీజ్ అవుతుంది. నా రోల్ కి నేను పూర్తి న్యాయం చేశాను అనుకుంటున్నాను. ఖచ్చితంగా మీ అందరిని శాటిస్ఫై చేస్తాము. పారడైజ్ 24 న రిలీజ్ అవుతుంది. 25 న మా సినిమా విడుదల అవుతుంది. డెఫినెట్ గా విషిక మీ అందరికి గుర్తు వుంటుంది. వైజాగ్ నుంచి వచ్చిన అమ్మాయి హైదరాబాద్ లో తెలుగు ఇండస్ట్రీలో గట్టిగా వుంటుంది రాబోయే అయిదు పది సంవత్సరాలు. కమిటీ కుర్రాళ్ళు, కోర్టు చేశాను ఆదరించారు. పారడైజ్ తో ఇంకా డబల్ ఎంటర్టైన్మెంట్ చేస్తాను అని అన్నారు.

**హీరో ఖాన్ దురాని మాట్లాడుతూ:**

మా సినిమా ట్రైలర్ కు మంచి అప్లాజ్ వచ్చింది. ఈ సినిమాని సెప్టెంబర్ 18 బదులు సెప్టెంబర్ 25 కి రిలీజ్ చేస్తున్నాం. పారడైజ్ కి పోటీ వెళు_న్నవా అని చాలామంది అడిగారు అదేమీ లేదు నేను ఎవ్వరికీ పోటీ వెళ్లడం లేదు. మొన్న జరిగిన ఈవెంట్ లో కూడా నేను చెప్పాను నాని అన్న అంటే నాకు చాలా ఇష్టం అని అలాగే ఆయన నాకు ఇన్స్పిరేషన్ అని. నా సినిమా కళ్యాణం కమనీయం జీవితం నాని గారి పారడైజ్ సినిమా తో లాంచ్ అవుతుందని అంటే నాకు చాలా హ్యాపీ గా వుంది. మంచి ఫ్యామిలీ సినిమా కళ్యాణం కమనీయం జీవితం. అందరూ 25 న థియేటర్ల కు వచ్చి మా ప్రయత్నాన్ని బ్లెస్ చెయ్యండి అని అన్నారు

హీరోయిన్ సాహితి ఆవంచ మాట్లాడుతూ: నేను ఈ సినిమా లో మెయిన్ లీడ్ గా నటించాను. నాకు అవకాశం ఇచ్చిన నిర్మాత, దర్శకుడు గారికి థాంక్స్. నన్ను నమ్మి నాతో నటించిన అందరికీ థాంక్స్. కళ్యాణం కమనీయం జీవితం సినిమా ఈనెల 25 న రిలీజ్ అవుతోంది. చాలా ఎక్సైట్ గా వున్నాను. ప్రేమతో చేసిన ఈ సినిమాని అంతే ప్రేమతో ఆడియన్స్ చూస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు.

**నటీనటులు** : ఖాన్ దురాని, సాహితీ అవంచ , ఉదయ్ పులిమి, విషిక, సత్యానంద్ లంక, కాకినాడ నాని, ధనలక్ష్మి బల్ల తదితరులు

**టెక్నీషియన్స్**

బ్యానర్: వి వి ఫై మీడియా ఫిలిం ఫ్యాక్టరీ
రచయిత :ఎన్ సి అరవింద్ ఏకలవ్య
సంగీతం :శ్రీ మురళీ కార్తికేయ
డి ఓ పి. వెంకటరాజు డి
కో డైరెక్టర్: సతీష్ సిగిరెడ్డి
నిర్మాతలు: పైలా ప్రసాద రావు, కిషోర్ గుండాల
దర్శకుడు :రవి లోకి రెడ్డి
పి ఆర్ ఓ: సతీష్ కె

# బీఆర్ఎస్ నేతలు కబ్జా చేసిన భూములను పేద దళితులకు పంచుతాం : కాంగ్రెస్ నేతలు దీపక్ జాన్, గౌరీ సతీష్ డిమాండ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,18**

.తెలంగాణ ఏర్పడిన పదేళ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం ధరణి ముసుగులో వేల కోట్ల విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను ఆక్రమించిందని సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్, పీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ భూకబ్జాలపై సమగ్ర విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు.

కేసీఆర్ కుటుంబం చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులతో పూర్తిస్థాయిలో సర్వే చేయించి, వాటిని ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అలా స్వాధీనం చేసుకున్న భూములను పేద దళిత వర్గాలకు పంపిణీ చేయాలని వారు కోరారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో తనకు ఎలాంటి భూమి లేదని పేర్కొన్న కేసీఆర్, ఇంత స్వల్ప వ్యవధిలోనే ఆయన కుటుంబం వందలాది ఎకరాలకు యజమానులుగా ఎలా మారిందో



ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, ప్రభుత్వ భూములను తమ పేర్లపైకి మార్చుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో ధరణి పోర్టల్ నుంచి 'అనుభవదారులు' అనే కాలమ్‌ను తొలగించి ఎస్సీ, ఎస్టీలను వారి భూములకు దూరం చేశారని మండిపడ్డారు. లక్షలాది మంది ప్రజల భూములు, ఇళ్లను 22ఏ జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. ఒకప్పుడు అంబాసిడర్ కారులో తిరిగిన కల్వకుంట్ల కుటుంబానికి ఇన్ని వేల కోట్ల ఆస్తులు, భూములు ఎక్కడి నుంచి వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కుటుంబం తరతరాలకు సరిపడా ఆస్తులను కూడబెట్టుకుందని, దీనిపై చట్టపరమైన చర్యలు తప్పవని దీపక్ జాన్, గౌరీ సతీష్ లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధులు, పార్టీ ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

----

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..




## కరాటే విద్యతో ఆత్మవిశ్వాసాన్ని పెంపు
## హైదరాబాద్ డిప్యూటీ డీఈవో పోమియా నాయక్




**హైదారాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:**
కరాటే విద్య మనిషిలో ఆత్మవి శ్వాసాన్ని హైదరాబాద్ డిప్యూటీ డీఈవో పోమియా నాయక్ అ న్నారు. 70వ ఎస్.జి.ఎఫ్. ఇంట ర్- స్కూల్ కరాటే టోర్నమెంట్, హైదరాబాద్ జిల్లా స్థాయి ఎంపిక లు ముసారాంబాగ్ లో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ జి ల్లాలోని వివిధ పాఠశాలలకు చెం దిన 492 మంది క్రీడాకారులు పా ల్గొన్నారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమాన్ని జి.వి.ఆర్. కరాటే అకా డమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డా.జి.ఎస్.గోపాల్ రెడ్డి నాయక త్వంలో నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి పోమియా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని కరాటే పోటీలను ప్రారంభించి, మాట్లా డారు. ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరు కరాటే తప్పనిసరిగా శిక్షణ తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు స్వేచ్ఛగా జీవించేందుకు, పాఠశాల, కళాశా లకు వెళ్లి, తిరిగి వచ్చే సమయా ల్లో దారి కాచి ప్రేమ పేరిట వేధిం చే యువకులకు బుద్ధి చెప్పేందు కు కరాటే విద్య ఎంతో దోహదప డుతుందన్నారు. 2026--27, అండర్-14 మరియు అండర్- 17 బాలురు, బాలికల విభాగా ల్లో సెయింట్ డొమినిక్స్ హైస్కూ ల్ విజయవంతంగా పూర్తి చేశా రు. ఈ కార్యక్రమంలో అంకిత రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ , సాయి కుమారి, శ్యామ్ రావు, కనక రాజు నాయకత్వం వహిం చగా, సీనియర్ మాస్టర్ రాజేశ్వరి చో హాన్ ప్రవీణ్ చారీ పోటీల నిర్వ హణలో కీలకంగా వ్యవహరిం చారు. కార్యక్రమ విజయవం తానికి సహకరించిన అధికారు లు, రెఫరీలు, కోచ్‌లు, పాఠశాల ప్రతినిధులు, వాలంటీర్లు, తల్లి దండ్రులు మరియు శ్రేయోభి లాషులకు డా. జి. ఎస్. గోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపా రు.

## మంగళంపల్లి బాలమురళీకృష్ణ 96వ జయంతి మహోత్సవం
## జాతీయ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

**సంగీత విద్వాంసులు, కళాకారులకు ప్రత్యేక సన్మానాలు**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 18:**
పద్మవిభూషణ్, సంగీత దిగ్గజం డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ 96వ జయంతి మహోత్సవాన్ని జాతీయ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన హాలులో సెప్టెంబర్ 18న సాయంత్రం 4 గంటల నుంచి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

తెలుగు సంగీత ప్రపంచానికి మంగళంపల్లి బాలమురళీకృష్ణ అందించిన అపూర్వ సేవలను ఈ సందర్భంగా స్మరించనున్నారు. శాస్త్రీయ సంగీతాన్ని తన వినూత్న గానశైలితో ప్రపంచవ్యాప్తంగా విశిష్ట స్థాయికి తీసుకెళ్లిన ఆయన సేవలను ప్రముఖులు కొనియాడనున్నారు.

ఈ వేడుకల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారితో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సంగీత విద్వాంసులు, కళాకారులు పాల్గొననున్నారు.




కార్యక్రమంలో భాగంగా పలువురు ప్రముఖ సంగీత విద్వాంసులు, గాయకులు, వాయిద్య కళాకారుల సంగీత ప్రదర్శనలు నిర్వహించనున్నారు. సంగీత రంగానికి విశేష సేవలు అందిస్తున్న కళాకారులు, కళాభిమానులను సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.జాతీయ సంగీత కళాకారుల సంఘం కళాకారుల సంక్షేమంతో పాటు భారతీయ సంగీత, సాంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకువివిధకార్యక్రమాలనునిర్వహిస్తోంద ని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

మంగళంపల్లిబాలమురళీకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్నఈసంగీతమహోత్సవానికి కళాకారులు, సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వినాయకుడు..సర్వదేవతా స్వరూపుడు : డా.కె.ధర్మారావు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 18:**
వినాయకుడు..సర్వదేవతా స్వరూపుడు అని సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సారస్వత సంఘం వ్యవస్థా పక అధ్యక్షులు సంస్కృతిరత్న డా.కె. ధర్మారావు అన్నారు. బర్కత్ పురలోని సంస్థ కార్యాల యంలో ఇట్ క్లా, ఫాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నా యి. ఈ సందర్భంగా వినాయకుడికి ధర్మారావు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛమైన మనసుతో, మంచి హృద యంతో శ్రీ గణపతిని ఆరాధిస్తే, ఆయన మన ప్రతి మంచి కార్యాన్ని విజయవం తం చేసి, అన్ని విఘ్నాలను తొలగిస్తా డని తెలిపారు. సమస్త విఘ్నాలను తొల గించి, శుభాలను చేకూర్చే ప్రథమ పూజ్యుడు మన గణపతి అని, ఏ పూజ, ఏ కార్యం ప్రారం భించినా ముందుగా వినాయ కుడిని స్మరించుకోవడం మన సనాతన సంప్రదాయం, ఆయన రూపం, గుణాలు అన్నీ మంగళ కరమైనవే అన్నా రు. ఈ కార్యక్ర మంలో సంస్థల సభ్యులు, తదిత రులు వినాయకుని పూజలో పాల్గొన్నారు.

## పేద కుటుంబ విద్యార్థినికి మెడికల్ సీటు.. ఘన సన్మానం..



**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**
గొల్లప్రోలు పట్టణంలోని 3వ వార్డుకు చెందిన శివకోటి ఆశా తేజశ్రీ మెడికల్ విద్యకు ఎంపికైన సందర్భంగా గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ దివిజసంపతి పేర్కొన్నారు. మలిరెడ్డి వెంకటరాజు మెమోరియల్ ట్రస్ట్ తరపున ఆమెకు రూ.25 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు కుర్రా నారాయణరావు, మలిరెడ్డి వెంకటరాజు, స్కూల్ వైస్ ప్రెసిడెంట్ మలిరెడ్డి నారాయణరావు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన, ఆటో డ్రైవర్ కుమార్తె అయిన తేజశ్రీ మెడికల్ సీటు సాధించడం అభినందనీయమన్నారు.

భవిష్యత్తులోనూ తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు పాల్గొన్నారు.

## న్యూ బోయిగూడలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు
## చిన్నారులకు ఆటపోటీలు.. విజేతలకు బహుమతుల ప్రదానం



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 18**
: న్యూ బోయిగూడలోని విండ్సర్ అవెన్యూ అపార్ట్‌మెంట్ వాసులు వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ అపార్ట్‌మెంట్ వాసులు వేడుకల్లో పాల్గొంటున్నారు.

ఈ సందర్భంగా చిన్నారుల కోసం వివిధ రకాల ఆటపోటీలను నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు నిర్వాహకులు బహుమతులను అందజేసి అభినందించారు.

వినాయక నవరాత్రి ఉత్సవాలు అపార్ట్‌మెంట్ వాసుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని మరింత పెంపొందిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ వాసులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులు ఒక ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాదని, సమాజాన్ని ఏకం చేసే ఒక గొప్ప వేడుక అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.





**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**
గణేష్ నవరాత్రులు ఒక ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాదని, సమాజాన్ని ఏకం చేసే ఒక గొప్ప వేడుక అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గణేష్ నవరాత్రులలో భాగంగా ఆయన మోండా డివిజన్, పద్మారావు నగర్ లలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను దర్శించి గణ నాధులకు పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు.

**మోండా డివిజన్ లో...**
మోండా డివిజన్ లోని పలు ప్రాంతాలలో బుధవారం రాత్రి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గణనాధులను దర్శించుకున్నారు. బండి మెట్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గందే నాగులు, బండి మెట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, రాక్ స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్, రాజ్ కమల్ ఫ్రెండ్స్ అసోసియేషన్, సెకండ్ బజార్, మారుతి వీధి లలో ప్రతిష్టించిన గణ నాధులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు గందే నాగులు, కొండాపురం మహేష్ కుమార్ యాదవ్, అమర్, సత్యనారాయణ, శ్రీనాధ్ జయరాజ్, గందే సంతోష్, ఆనంద్ పాటిల్, అబ్బాస్ తదితరులు ఉన్నారు.

**పద్మారావు నగర్ ....**
మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం రాత్రి పద్మారావు నగర్ లోని పలు బస్తీ లు, కాలనీలో ప్రతిష్టించిన గణపయ్య లను దర్శించుకున్నారు. ముందుగా హమాలీ బస్తీలోని దర్గా వద్ద టీమ్ హిందు సామ్రాట్ ఆధ్వర్యంలో, నెరేటి రవి ఆధ్వర్యంలో ని సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్, శివాజీ అసోసియేషన్, పద్మారావు నగర్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్, వాకర్ టౌన్ లో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద, ఈశ్వరమ్మ బస్తీ, బెల్వ డరే గార్డెన్ అపార్ట్మెంట్ లో, సవరాల బస్తీలో ఎల్లేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడిని, బాపూజీ నగర్ లో శ్రీ విష్ణు శివాజీ యూత్ ఆధ్వర్యంలో, ముషీరాబాద్ క్రాస్ రోడ్డులో శక్తి యూత్ అసోసియేషన్, భోలక్ పూర్ లో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్, మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ని మణికంఠ యూత్ అసోసియేషన్, ఎవర్ గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్, సెవెన్ హిల్స్ అసోసియేషన్, వీ×+ కాలనీ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట కార్యక్రమంలో పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, అంబులెన్స్ సురేష్, శ్రీనివాస్, మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, కొత్తూరు వెంకట్, లంకరాజు తదితరులు ఉన్నారు.











## కుంకుమార్చనకు పోటెత్తిన మహిళలు



**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
హాలియా: హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డులో ఉన్న శ్రీ లక్ష్మీగణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 30వ సంవత్సరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సామూహిక కుంకుమార్చనకార్యక్రమాన్నిఘనంగానిర్వహించారు .ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. మహిళలతో కార్యక్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో సందడిగా మారింది.

కుంకుమార్చనకు మహిళల నుంచి ఇంతటి విశేష స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీ లక్ష్మీగణపతి యూత్ నిర్వాహకులు తెలిపారు. భక్తుల సహకారం, ఆదరణతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136